ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459

సంపుటి: 01 | సంచిక: 269 | హైదరాబాద్ | శనివారం | 15-03-2025 | పేజీలు: 08

స్పీకర్‌ను విమర్శించడం బీఆర్ఎస్‌కి మంచిది కాదు

శాసన సభ మొత్తానికి అధిపతి స్పీకర్..

స్పీకర్ పై జగదీష్ చేసిన వ్యాఖ్యలు తప్పు..

జగదష్ రెడ్డి స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలి: మంత్రి పొన్నం

జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై కూనంనేని సాంబశివరావు స్పందన
అసెంబ్లీ లో స్పీకర్ చైర్‌కు గౌరవం ఇవ్వడం సభ్యులందరి బాధ్యత
సభ్యులు సభలో సంయమనంతో, ఆచితూచి మాట్లాడాలి : కూనంనేని

సభ నుంచి బీజేపీ, అన్నాడీఎంకే వాకౌట్..

- రసాభాసగా తమిళనాడు బడ్జెట్ సమావేశాలు..
- బీజేపీ, అన్నాడీఎంకే వాకౌట్..
- రూపాయి సింబల్, మద్యం కుంభకోణంపై విపక్షాలు ఫైర్..

గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు

రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్లతో తెలంగాణకు ప్రయోజనం ఏంటి?

హామీలు వదిలి హక్కులు తీసుకురా

తెలంగాణ రైతుల పరిస్థితిపై సీఎం నిర్లక్ష్యంపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తూ, అక్కడి నుంచి రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు "గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు" అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు.

ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం

మిగతా 2వ పేజీలో

ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..
- అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం..
- ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదన్న సీఎం..

సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్

వందరోజుల్లో మంగళగిరి రూపు రేఖలు మారుస్తా

- గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోలేదు
- ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటా
- మంగళగిరిలో లోకేష్ పర్యటన

హైదరాబాద్ పాతబస్తీలో పోలీసుల భారీ భద్రత

- హోలీ పండగ రోజు పాతబస్తీలో భారీ బందోబస్తు..
- సున్నితమైన ప్రాంతం కావడంతో భారీగా పోలీసుల మోహరింపు..
- రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: సీపీ ఆనంద్

02

పోలీసుల విచారణకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి..

- మొయినాబాద్ పీఎస్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి..
- ఫామ్ హౌస్ కేసులో పోచంపల్లిని ప్రశ్నించనున్న పోలీసులు..
- క్యాసినో, కోళ్ల పందాల కేసుల్లో పోలీసుల విచారణ..

శ్రీవారి దర్శనాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- టీటీడీపై రఘునందన్ రావు తీవ్ర అసంతృప్తి
- తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై టీటీడీ స్పష్టత ఇవ్వాలి
- చంద్రబాబు జోక్యం చేసుకోవాలని బీజేపీ ఎంపీ డిమాండ్

హోలీ వేడుకల్లో మాజీమంత్రి మల్లారెడ్డి మాస్ డ్యాన్స్..

- మల్లారెడ్డి నివాసం వద్ద అంబరాన్నంటిన హోలీ సంబరాలు..
- కుటుంబ సభ్యులతో కలిసి హోలీ ఆడిన మాజీమంత్రి మల్లారెడ్డి..
- హోలీ సెలబ్రేషన్స్ లో డ్యాన్స్ లతో అలరించిన మామ అల్లుడు..
- మాస్ స్టెప్పులతో ఎంజాయ్ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి..

హోలీ వేడుకల్లో గంజాయి విక్రయాలు..

గంజాయి కలిపిన కుల్ఫీ ఐస్ క్రీమ్, స్వీట్స్ విక్రయం

ఎక్సైజ్ STF దాడులు, పలు అరెస్టులు

మత్తు పదార్థాలు స్వాధీనం

03



స్పీకర్‌ను విమర్శించడం బీఆర్ఎస్‌కి మంచిది కాదు

- శాసన సభ మొత్తానికి అధిపతి స్పీకర్..
- స్పీకర్ పై జగదీష్ చేసిన వ్యాఖ్యలు తప్పు..
- జగదష్ రెడ్డి స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలి: మంత్రి పొన్నం

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం.. స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును సభ మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు అని చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు.. దానికి నిన్న ధర్నాలు చేయడం నియోజకవర్గాల్లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

ఇక, రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు నివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువల‌ను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు అని అనేది అర్థం అవుతుంది.. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి.. ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా విలు లేదు సత్య దూరం.. శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనే అర్థం ఉంది.. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

పోలీసుల విచారణకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి..

- మొయినాబాద్ పీఎస్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి..
- ఫామ్ హౌస్ కేసులో పోచంపల్లిని ప్రశ్నించనున్న పోలీసులు..
- క్యాసినో, కోళ్ల పందాల కేసుల్లో పోలీసుల విచారణ..

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. కాసేపట్లో పోలీసులు ఎమ్మెల్సీ పోచంపల్లిని విచారణ చేయనున్నారు. ఇక, ఫిబ్రవరి 11వ తేదీన తోల్ కట్ట గ్రామ పరిధిలోని ఫామ్ హౌస్ లో ఎస్ఓటీ దాడులు చేసింది. ఈ దాడుల్లో 64 మందిని అదుపులోకి తీసుకుంది. ఫామ్ హౌస్ లో కోళ్ళ పందాలు ఆడుతున్న వారితో పాటు 64 కోళ్లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అయితే, ఫామ్ హౌస్ ను తాను లీజుకి ఇచ్చానని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి తెలిపారు. లీజు డాక్యుమెంటన్లను సైతం ఇప్పటికే పోలీసులకు అందజేశారు. కాగా, లీజు డాక్యుమెంట్లపై కొన్ని అనుమానాలు ఉండటంతో విచారణకు హాజరుకావాలంటూ మరోసారి గురువారం నాడు నోటీసులు జారీ చేశారు.ఇక, ఈరోజు మొయినాబాద్ పోలీసుల ముందు వ్యక్తిగతంగా హాజరు అయ్యేందుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. కాగా, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటు విచారణకు భూపతి రాజు రాందేవ్ రెడ్డి, రమేష్ రెడ్డిలు హాజరయ్యారు. అయితే, ఇప్పటికే ఎమ్మెల్సీ పోచంపల్లిపై గేమింగ్ యాక్ట్ లోని మూడు నాలుగు సెక్షన్లతో పాటు జంతువుల పట్ల క్రూరత్వం యాక్ట్ 1960లోని సెక్షన్ 11 ప్రకారం కేసు నమోదు చేశారు.ఫాంహౌస్ లో తనిఖీలు చేసిన సమయంలో 46 కోడి కత్తులతో పాటు బెట్టింగ్ కాయిన్స్, కార్డులు, 64 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై కూనంనేని సాంబశివరావు స్పందన
- అసెంబ్లీ లో స్పీకర్ చైర్‌కు గౌరవం ఇవ్వడం సభ్యులందరి బాధ్యత
- సభ్యులు సభలో సంయమనంతో, ఆచితూచి మాట్లాడాలి : కూనంనేని

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌పై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీ లో స్పీకర్ చైర్‌కు గౌరవం ఇవ్వడం సభ్యులందరి బాధ్యత అని అన్నారు. సభ్యులు సభలో సంయమనంతో, ఆచితూచి మాట్లాడాలని సూచించారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ నిర్ణయాన్ని పునరాలోచించాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. ఈ సందర్భంగా, సోషల్ మీడియాలో పోస్టులపై చర్యలు తీసుకోవడం అవసరమని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నేతలపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన వారిపై గతంలో చర్యలు తీసుకున్న ఉదాహరణలను ప్రస్తావిస్తూ, తెలంగాణలోనూ అదే విధంగా నియంత్రణ అవసరమని అభిప్రాయపడ్డారు.

ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఆయన సస్పెన్షన్ కొనసాగుతుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సభలో మాట్లాడుతూ, "మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు, అందరదీ" అని జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సభ్యుల డిమాండ్ చేసినా ఆయన క్షమాపణ చెప్పకపోవడంతో స్పీకర్ ఆయనను సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు

మొదటిపేజీ తరువాయి

మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు.

తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

"ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు," అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, "జాగో తెలంగాణ జాగో" అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురళీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంఠ, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పాతబస్తీలో పోలీసుల భారీ భద్రత

- హోలీ పండగ రోజు పాతబస్తీలో భారీ బందోబస్తు..
- సున్నితమైన ప్రాంతం కావడంతో భారీగా పోలీసుల మోహరింపు..
- రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం: సీపీ ఆనంద్

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

హైదరాబాద్ నగరంలో హోలీ పండుగ సందర్భంగా పాతబస్తీలో పోలీసులు పై అలెర్ట్ ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా చార్మినార్, మక్కా మసీద్, భాగ్యలక్ష్మీ టెంపుల్ దగ్గర పటిష్ట బందోబస్తు కొనసాగిస్తున్నారు. 35 సంవత్సరాల తర్వాత ఒకే రోజు రంజాన్ మాసం రెండో శుక్రవారం జుమ్మా రోజున హోలీ పండుగ వచ్చింది. అతి సున్నితమైన ప్రాంతాలు కావడంతో ఓల్డ్ సిటీలోని పలు చోట్ల పోలీసుల పికెటింగ్ ఏర్పాటు చేశారు.

కాగా, పాతబస్తీలో శాంతి భద్రతలను నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సౌత్ జోన్ డీసీపీ స్నేహ మిశ్రా పర్యవేక్షించారు. రోడ్ల మీద వెళ్లే వారిపై రంగులు చెల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాలీలు నిర్వహించి రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని పేర్కొన్నారు. మక్కా మసీద్, భాగ్యలక్ష్మీ దేవాలయం వద్ద రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్, సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ బలగాలతో పహారా కాస్తున్నారు. అలాగే, పాతబస్తీలో సీసీ కెమెరాలు ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు భద్రతను సీపీ, సీవీ ఆనంద్ పర్యవేక్షిస్తున్నారు.

శ్రీవారి దర్శనాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- టీటీడీపై రఘునందన్ రావు తీవ్ర అసంతృప్తి
- తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై టీటీడీ స్పష్టత ఇవ్వాలి
- చంద్రబాబు జోక్యం చేసుకోవాలని బీజేపీ ఎంపీ డిమాండ్

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.

శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు.

అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

వందరోజుల్లో మంగళగిరి రూపు రేఖలు మారుస్తా

- గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోలేదు
- ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటా
- మంగళగిరిలో లోకేష్ పర్యటన

ఏపీ బ్యూరో మార్చి 14(ప్రజాక్షేత్రం)

మంత్రి నారా లోకేష్ మంగళగిరి అభివృద్ధి పనులపై కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న వంద రోజుల్లో మంగళగిరి ప్రజలు ఊహించని రేంజ్ లో అభివృద్ధి పనులు స్టార్ట్ చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సదుమూరు ఫ్లై ఓవర్లు, రహదారులు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని.. రాబోయే ఐదేళ్లలో మంగళగిరి రూపు రేఖలు మారుస్తానని తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన గోశాలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తన మీద ఉందన్నారు. గత ప్రభుత్వం మంగళగిరిని పట్టించుకోకుండా అన్యాయం చేసిందన్నారు. రాబోయే వంద రోజుల్లో మంగళగిరిని పూర్తిగా మార్చేస్తామని వివరించారు. విద్యాశాఖలో తాము చేస్తున్న మార్పులు చూసి అంతా మెచ్చుకుంటున్నట్లు తెలిపారు. ఏపీలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యం అని.. ఏ ప్రాంతం మీద తమకు వివక్ష లేదన్నారు. తమకు గొప్పలు చెప్పుకునే అలవాటు లేదని.. రాబోయే రోజుల్లో ఏపీ రాజధాని పనులు చాలా వరకు పూర్తవుతాయన్నారు.

ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..
- అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం..
- ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదన్న సీఎం..

ఏపీ బ్యూరో మార్చి 14(ప్రజాక్షేత్రం)

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న ఆయన.. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని స్పష్టం చేశారు.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలి. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కోఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు. జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి. పర్యటనల సంఖ్య పెరగాలి. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వడంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలని ఆదేశించారు.ఇక, ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదని స్పష్టం చేశారు చంద్రబాబు.. నేను ఈ విషయాన్ని చెప్పే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుదు ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు..పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం.. సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరన్నారు. వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దని సూచించారు..మరోవైపు, నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారని.. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదువుల కోసం అందించాలి. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తాం.. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తాం అన్నారు..

నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయి.. అన్నింటినీ నిశితంగా పరిశీలిస్తున్నాం. పదువులు తీసుకున్నట్లు కాదు... ఎన్నికల్లో ప్రభావం చూపించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. మొదటిసారే పదవులు రాలేదని అనుకోవద్దు... రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన.. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలి. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలి.

హోలీ వేడుకల్లో మాజీమంత్రి మల్లారెడ్డి మాస్ డ్యాన్స్..

- మల్లారెడ్డి నివాసం వద్ద అంబరాన్నంటిన హోలీ సంబరాలు..
- కుటుంబ సభ్యులతో కలిసి హోలీ ఆడిన మాజీమంత్రి మల్లారెడ్డి..
- హోలీ సెలబ్రేషన్స్ లో డ్యాన్స్ లతో అలరించిన మామ అల్లుడు..
- మాస్ స్టెప్పులతో ఎంజాయ్ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి..

తెలంగాణబ్యూరో, మార్చి 14(ప్రజాక్షేత్రం)

హోలీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బోయిన్‌పల్లిలోని వారి నివాసంలో వేడుకలు చేసుకున్నారు. ఫ్యామిలీ మెంబర్స్, పిల్లలతో కలిసి రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా తన సతీమణికి రంగులు పూశారు మల్లారెడ్డి.. అలాగే, తన మనుమరాళ్లను ఎత్తుకుని మాస్ డ్యాన్స్ చేశారు. డప్పు కొడుతూ అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక, తనదైన శైలిలో స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా కనిపించారు. కాగా, ఈ వేడుకలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది. ఇది చూసిన నెటిజన్లు మల్లారెడ్డినా మాజాకానా అంటూ ఎక్స్ వేదికగా రిట్వీట్లు చేస్తున్నారు.

చమురు కొనుగోలులో భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు

- చమురు కొనుగోలులో భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు
- ఇప్పటికే రష్యా నుంచి చైనా కు తగ్గిన చమురు అమ్మకాలు
- ముందే మేల్కొన్న భారత్
- లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి ముడి చమురు కొనుగోలు

నేషనల్ బ్యూరో మార్చి 14(ప్రజాక్షేత్రం):

అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి చమురు సరఫరా తగ్గుతుందన్న ఆందోళనల మధ్య భారత్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించింది. దీంతో గత నెలలో లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి భారత్‌కు ముడిచమురు దిగుమతులు పెరిగాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. రష్యా నుంచి మన చమురు కొనుగోళ్లు జనవరితో పోలిస్తే ఫిబ్రవరిలో 3% తగ్గి రోజుకు 1.54 మిలియన్ బ్యారెళ్ల (బీపీడీ)కు పరిమితమయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి.

చైనా కూడా ఇదే బాటలో..

రష్యా నుంచి చమురు కొనుగోలును మెల్లమెల్లగా చైనా తగ్గించుకుంటోంది.జ ఈ నెలలో రెండు సంస్థలు పూర్తిగా ఆయిల్ కొనుగోలు నిలిపివేయగా, మరో రెండు సంస్థలు ఆ పరిమాణాన్ని తగ్గించుకున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం మొదలయ్యాక, పుతిన్ ప్రభుత్వానికి చైనా, భారత్ అతిపెద్ద చమురు కొనుగోలుదారులుగా మారిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరిలో రష్యా చమురు ఉత్పత్తిదార్లు, ట్యాంకర్లపై అమెరికా కఠిన ఆంక్షలు విధించిన నేపథ్యంలో కొనుగోళ్లు తగ్గుముఖం పట్టాయి.

ఎటిఎం కార్డుల రూపంలో రేషన్ కార్డులు...
ఏప్రిల్ నుంచి పంపిణీ...

- రెండు క్యాటగిరీలుగా కార్డులు
- ఏప్రిల్ మొదటి వారం నుంచి పంపిణి
- ఇప్పటికే కార్డుల తయారీకి టెండర్లు ఆహ్వానం
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం):

ఉగాది తర్వాత ఏప్రిల్ మొదటి వారం నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉండొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రెండు కేటగిరీలుగా డివైడ్ చేసి కార్డులు పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కార్డుల జారీలో కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికీ (బీపీఎల్) కార్డులు, ఎగువన ఉన్న వారికి (ఏపీఎల్) కార్డులు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టంచేశారు. ఇప్పటికే పింక్ కార్డులు ఉన్న వారికి గ్రీన్ కలర్ కార్డులు, తెల్ల కార్డులు ఉన్న వారికి బ్లూ కలర్ కార్డులు ఇస్తామన్నారు.

క్యూ ఆర్ కోడ్ లో కార్డులు

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి రంగం సిద్ధమవుతోంది. కొత్త కార్డులతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్‌కార్డులను అందించేందుకు పౌరసరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం టెండర్ల ను ఆహ్వానించగా.. 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల దాకా టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది. ఈ నెల 26న సాంకేతిక, ఆర్థిక బిడ్‌లను తెరిచి, అర్హత సాధించిన వారికి కార్డుల ముద్రణ బాధ్యతలు అప్పగించనుంది. ఇందుకోసం 56 పేజీలతో కూడిన రిక్వస్ట్ ఫర్ ప్రపోజల్‌ను (ఆర్ఎఫ్‌పీ) టెండర్ నోటీసుతోపాటు జత చేసింది.

ఎటిఎం కార్డు తరహాలో..

కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు గతంలో కంటే భిన్నంగా ఉండనున్నాయి. సైజు, కార్డుపై ముద్రించే వివరాల్లోనూ పౌర సరఫరాల శాఖ పలు మార్పులు చేసింది. ఈ మేరకు కొత్త కార్డుల ముద్రణ కోసం ఇచ్చిన టెండర్ నోటీసులో ఆ వివరాలను పేర్కొంది. కొత్త కార్డులపై కుటుంబ పెద్ద పేరు మినహా ఎవరి ఫొటోలనూ పెట్టడం లేదు. 760 మైక్రాన్స్ మందం, 85.4మి.మీ పొడవు, 54మి.మీ వెడల్పు ఉండే పీవీసీ కార్డుపై రేషన్ కార్డు వివరాలను పొందుపర్చనున్నారు. దీని ప్రకారం కొత్త రేషన్‌కార్డు ఏటీఎమ్ కార్డు సైజులో ఉండనుంది. కార్డుకు ఒకవైపు ప్రభుత్వ లోగో, కుటుంబ పెద్ద వివరాలు, హోలోగ్రామ్, మరోవైపు కార్డుదారుడి పూర్తి చిరునామా, క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు.

మొత్తం కోటి 20 లక్షల కార్డులు..

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి కోటి, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి 20లక్షల చొప్పున మొత్తం 1.20కోట్ల రేషన్ కార్డుల ముద్రణకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచింది. కార్డుల సరఫరా పూర్తయ్యే వరకు లేదా రెండేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. కొత్త కార్డుల ముద్రణకు అయ్యే ఖర్చును పూర్తిగా తామే చెల్లిస్తామని టెండరు నోటీసులో పౌరసరఫరాల శాఖ తెలిపింది. బోగస్, నకిలీ కార్డులకు చెక్ పెట్టేందుకే క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు తెలిసింది. క్యూఆర్ కోడ్‌తో ఇచ్చే కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలన్నా, తొలగించాలన్నా పెద్దగా ఇబ్బందేమీ ఉండదని, మార్పులు చేసిన వెంటనే కొత్త క్యూఆర్ కోడ్‌ను జనరేట్ చేసి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు అంటున్నాయి.

హోలీ వేడుకల్లో గంజాయి విక్రయాలు..

- గంజాయి కలిపిన కుల్ఫీ ఐస్ క్రీమ్, స్వీట్స్ విక్రయం
- ఎక్సైజ్ STF దాడులు, పలు అరెస్టులు
- మత్తు పదార్థాలు స్వాధీనం

హైదరాబాద్, మార్చి 14(ప్రజాక్షేత్రం): హైదరాబాద్ నగరంలోని దూల్‌పేట్‌లో హోలీ వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతుండగా, కొన్ని ప్రాంతాల్లో గంజాయితో తయారైన కుల్ఫీ, ఐస్ క్రీమ్, బాదాం మిల్క్, స్వీట్స్ విక్రయాలు జరుగుతున్నాయి. ఈ మత్తు పదార్థాల విక్రయంపై నిఘా పెట్టిన ఎక్సైజ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం దూకుడుగా దాడులు నిర్వహించి అనేక మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుంది. హోలీ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈవెంట్స్‌లో హానికరమైన మత్తు పదార్థాలను ప్రజలకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దూల్‌పేట్ ప్రాంతంలోని మల్చిపురా ప్రాంతంలో గంజాయి కలిపిన కుల్ఫీ, ఐస్ క్రీమ్, బర్ఫీ స్వీట్స్, సిల్వర్ కోటెడ్ గంజాయి బాల్స్ విక్రయాలు జరుగుతున్నాయి. మామూలుగా కనిపించే ఈ స్వీట్స్, ఐస్ క్రీమ్‌లు తిన్న వారు మత్తులోకి వెళ్లిపోతుండటంతో ఈ అక్రమ కార్యకలాపంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ సమాచారం ఆధారంగా హోలీ రోజు దూల్‌పేట్ ప్రాంతంలో ఎక్సైజ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో గంజాయితో తయారుచేసిన కుల్ఫీ, ఐస్ క్రీమ్, బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ గంజాయి బాల్స్ స్వాధీనం చేసుకుంది. మత్తు పదార్థాలను

భక్ష్య పదార్థాలలో కలిపి విక్రయిస్తున్న వారికి వ్యాపారం నిర్వహించేందుకు అనుమతులు లేవని, వీరి ముఠాలో మరెంత మంది ఉన్నారనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

ఈ అక్రమ కార్యకలాపంలో ప్రధాన సూత్రధారి సత్యనారాయణ సింగ్ అని గుర్తించి, అతనిపై కేసు నమోదు చేశారు. అతనితో పాటు గంజాయి కలిపిన బాదాం మిల్క్, ఐస్ క్రీమ్, స్వీట్స్ విక్రయించిన నిర్వాహకులపై ఎక్సైజ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతోందని, మరింత సమాచారం త్వరలో వెల్లడిస్తామని అధికారులు ప్రకటించారు.

సమస్యలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారా..?
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్ పేట్, మార్చి 14(ప్రజాక్షేత్రం): ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ చేయడం దారుణమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడ్జెట్ సెషన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించకుండా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎక్కడ తప్పు మాట్లాడారో చెప్పకుండా జగదీశ్ రెడ్డిని ఎలా సస్పెండ్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఎక్కడ కూడా స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె మండిపడ్డారు. సరైన సమయంలో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఇచ్చినా హామీలను నెరవేర్చమంటే సస్పెండ్ చేసుదేందని ఆమె అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందన్నారు. సభను సజావుగా నడపలేక సభ్యుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సాంప్రదాయాలకు తెరలేపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు

వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందన్నారు. తప్పుడు నిర్ణయాలతో ప్రజల చులకన అవుతున్నారన్న సంగతి మర్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగింది అన్నారు. రైతుల సమస్యలను సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు ఉన్నాయని ప్రస్తావిస్తే ఏకపక్షంగా సస్పెండ్ చేయడం ఏమిటని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం సిగ్గు చేటు

కుత్బుల్లాపూర్ మార్చి 14(ప్రజాక్షేత్రం): బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ లో ధర్నా చేపట్టారు. అనంతరం కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను అమలుపరిచే ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగబెట్టిందేమి లేదన్నారు. ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదని తేట తెల్లమౌతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్, నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సూద్ అలీ, సమ్మయ్య నేత, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లా పుద్దీన్, జునైద్, బండమహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చందానగర్ లో భారీగా గంజాయి పట్టివేత

- ఆరుగురు వ్యక్తుల అరెస్ట్
- ఐదు సెల్ ఫోన్ లో స్వాధీనం.

శేరిలింగంపల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం): చందానగర్ లో సుమారు.4 లక్షల విలువ చేసే 6.47 కేజీల గంజాయి పట్టుబడింది. పోలీసులు ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చందానగర్ శివారు ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు శుక్రవారం ఎస్టిఎఫ్ దాడులు నిర్వహించగా మహారాష్ట్రనుంచి రైల్లో తీసుకువచ్చి ఒకచోట సరుకు పంపకాలు చేసుకుంటుండగా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఐదు సెల్ ఫోన్లతో పాటు ఆరుగురు నిందితులు విన్ని, బిక్షు, చంటి, క్రాంతి, నిఖిల్, సాయికిరణ్ లను అరెస్ట్ చేశారు. నిందితులతో పాటు గంజాయిని శేర్లింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న ఎస్టిఎఫ్ టీమ్ లో సీఐ,ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ సంతోష్, యాదగిరి, హనీఫ్, లక్ష్మణ్, సాయికిరణ్, శంకరులు ఉన్నారు.

సేంద్రీయ రంగులతో హోలీ సంబరాలు

జగిత్యాల టౌన్ మార్చి 14(ప్రజాక్షేత్రం): ఈ సందర్భంగా ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ కుమార్ మాట్లాడుతూ హోలీ అనేది హిరణ్యకశ్యపుడు పై నరసింహుడి విజయం ద్వారా చెడుపై మంచి యొక్క విజయాన్ని సూచిస్తుందని, హోలీ అనేది వసంతపు రాకను, హరినామ స్మరణను సూచిస్తుందని మరియు హోలీ పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు, ప్రేమ సౌభాగ్యాలు వెలువరిస్తాయని మన పురాణాలు చెప్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ జగిత్యాల భవన్లో జరిగిన హోలీ సంబరాల్లో పర్యావరణానికి మరియు చర్మానికి హాని కలిగించే రసాయన రంగులకు బదులు సహజమైన మరియు సురక్షితమైన సేంద్రీయ రంగులతో డాక్టర్లందరు ఆహ్లాదకరమైన మరియు సంతోషకరమైన వాతావరణంలో హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగిందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ , డాక్టర్ ముస్కు జయపాల్ రెడ్డి , డాక్టర్ సిహెచ్ పద్మిని , డాక్టర్ గూడూరి శ్రీలత గారు, డాక్టర్ వొడ్నాల రజిత, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

పెద్దపల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం): ప్రజాపాలన కాదు ఇదినియంతృత్వ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం ఏంటి అని బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ ప్రశ్నించారు. పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అదేవిధంగా శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, ఎలిగేడు బిఆర్ఎస్ నాయకులు తానిపర్తి మోహన్ రావులు మాట్లాడుతూ.. 420 హామీలపై కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించిన విషయాలపై అసెంబ్లీలో సమాధానం చెప్పాల్సి వస్తుందని జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లతో, అసెంబ్లీలో అకారణంగా జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి, ప్రజలను వంచించి పార్టీ గద్దెనెక్కిందో, అధికారం వచ్చాక ఆ ప్రజలకు ఎటువంటి న్యాయం చేయకుండా ఉన్న కాంగ్రెస్ పార్టీ, వారు ఇచ్చిన 420 హామీలపై నిలదీస్తున్న క్రమంలో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. రేపు రాబోయే రోజుల్లో తిరిగి కేసీఆర్ వచ్చి అభివృద్ధిని తిరిగి ముందుకు తీసుకువెళ్తాడని విషయాన్ని తెలియజేస్తున్నామన్నారు. రైతులు పంటలకు సరైన నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయంపై కాంగ్రెస్ నాయకులు నోరు మెదపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్ నాయకులు కొంతం సురేష్, వైద శ్రీనివాస్, పల్లె మధు, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ నాయకులు పందిళ్ళ లక్ష్మణ్, ఫహీమ్, వాహిద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు, లవన్ కుమార్, తీగల సదయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు మెట్టు సమ్మయ్య కూడా గౌడ్, మేకల కుమార్ యాదవ్, సలేంద్ర శ్రీనివాస్, రమేష్ లు నాయకులు బొంకూరి మధు, మహబూబ్, గుర్రం అనిల్ కుమార్, అష్టల్ బాబా, కుక్క మనోజ్, సంతోష్, సల్లులతో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ మార్చి 14(ప్రజాక్షేత్రం): కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికి ఒకరు రంగు పూసుకోని డీజే చప్పుళ్ల మధ్య నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో జిల్లా బీజేపీ నాయకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.



గజ్వేల్ లో ఘనంగా హోలీ సంబరాలు

గజ్వేల్ మార్చి 14(ప్రజాక్షేత్రం): గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ సమీకృత మార్కెట్లో ఆయన హోలీ సంబరాలు ప్రారంభించగా, పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోలీ సంబరాలు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతున్నట్లు స్పష్టం చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఈ సంబరాల్లో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుండగా, గజ్వేల్ ప్రజలు, కార్యకర్తల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. హోలీ పండగ గజ్వేల్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరు సత్యనారాయణ, నక్క రేగొండ గౌడ్, రామచంద్ర చారి, నాయకులు జహీర్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, నేత నాగరాజు, సురేశ్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



స్పీకర్ ప్రసాద్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి.

- బిఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల గౌరవం లేదు
- జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలి.
- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్.

చేవెళ్ల మార్చి 14(ప్రజాక్షేత్రం): శాసనసభ సమావేశాలలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అగౌరవంగా మాట్లాడిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. గురువారం శాసన సభ సమావేశాలలో భాగంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పీకర్ ను ఉద్దేశిస్తూ ఈ సభలో మన అందరికీ సమాన హక్కులున్నాయి. మా తరపున పెద్ద మనిషిగా అక్కడున్నారు. తప్ప ఈ సభ మీ సొంతం కాదు అనడం అవివేకమని ఆమె విమర్శించారు. అధికారం కోల్పోవడంతో అసహనంతో దిగజారుడు మాట్లాడడం నీతిమాలిన చర్య అని ఆమె ఘాటుగా స్పందించారు. శాసనసభ గౌరవ మర్యాదలను పాటించకుండా నోటికి వచ్చిన దురుసుతనాన్ని ప్రదర్శించడం సహేతుకము కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తన ముందు ఎక్కువ మాట్లాడొద్దని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అనడం మతి భ్రమించడమేనని ఆమె గెప్పి పొడిచారు. గత బిఆర్ఎస్ పరిపాలన సమయంలో పది సంవత్సరాలు మంత్రిగా పని చేసిన జగదీశ్ రెడ్డికి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆమె ధ్వజమెత్తారు. శాసనసభ సమావేశాల నుండి సస్పెండ్ చేయడమే కాకుండా ఆయన శాసనసభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని గౌరవ పెద్దలను శ్రీజ్యోతిభీమ్ భరత్ కోరారు.

సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలు

ఏలూరు మార్చి 14(ప్రజాక్షేత్రం): ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్య పరచటానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చింతలపూడి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చింతలపూడిలో నిర్మాణంలో గత 13 సంవత్సరాలుగా నత్త నడకన నడుస్తున్న నూరు పడకల ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చే మంజూరు చేయబడి ఐదు కోట్ల నలభై నాలుగు లక్షల అంచనా వ్యయంతో అప్పటి శాసనసభ్యులు మద్దాల రాజేష్ చేశంకుస్థాపన చేయబడిన ఈ ప్రదేశం 2020 వరకు నిర్మాణాలు ఏమి చేయక నిర్జీవంగా ఉండేది. 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఈ నూరు పడకల ఆసుపత్రి శంకుస్థాపన పైలాన్ వైపు కన్నెత్తి కూడా చూడలేదని, 2019 లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం మరలా దీని నిర్మాణానికి 25 కోట్లు వ్యయం పెంచి అప్పటి ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని, స్థానిక శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలీజా శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించారని 70 శాతం పనులు పూర్తయినా మిగిలిన పనులన్నీ నత్తనడకన నడుస్తున్నాయని చింతలపూడి మండలమే కాకుండా చుట్టుపక్కల ఐదారు మండలాల ప్రజలకు ఈ నూరు పడకల ఆసుపత్రికి చాలా అవసరం అని నిర్మాణం ఆలస్యం కారణంగా ప్రజాధనం 20 కోట్లు రూపాయలు అంచనా పెరిగి ప్రజాధనం వృధా అయిందని, ప్రజలకు రోగాలు వ్యాపిస్తున్నంత ఉధృతంగా రోగాలు నివారించే ఈ నూరు పడకల ఆసుపత్రి నిర్మాణం జరగట్లేదని ప్రజలకు అవసరమయ్యే ఇటువంటి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్కడనుండి నాగిరెడ్డిగూడెం 2022 లో అప్పటి ప్రభుత్వం పెద్ద ఎత్తున తలపెట్టిన కాలనీ నిర్మాణాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. సుమారు 300 వరకు ఉన్నటువంటి ఈ కాలనీ నిర్మాణం 200 పైగా ఇళ్లు సగం నిర్మాణం జరిగే ఆగిపోయాయని, ఈ కాలనీ లబ్ధిదారులు స్తోమత లేక కొంతమంది నిర్మాణమే మొదట మొదలు పెట్టలేకపోయారని, చాలామంది లబ్ధిదారులు అధికారుల ద్వారా 35 వేల రూపాయలు కాంట్రాక్టర్ కి చెల్లించితే నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పిన డబ్బులు చెల్లించిన వారందరికీ పూర్తి నిర్మాణం చేసి బాధ్యులకు అప్పగించలేదని, అప్పుచేసి ఇచ్చిన 35 వేలకు తోడు లబ్ధిదారులు లక్షకు పైగా పెట్టుబడి పెడితే గాని కాలనీ ఇల్లు నిర్మాణం పూర్తి కాదని కొందరు లబ్ధిదారులు సిపిఎం బృందానికి తెలియజేశారని, ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు అదనపు నిధులు కేటాయించి కాలనీ నిర్మాణం పూర్తిగా వించాలని సిపిఎం మండల కన్వీనర్ పి. పాండురంగారావు అన్నారు. చైతన్య యాత్ర బృందానికి సిపిఎం పట్టణ కార్యదర్శి సూర్య కుమార్, కురిసెట్టి అనురాధ నాయకత్వం వహించారు. ఈ ప్రజా చైతన్య యాత్రలో మండల కమిటీ సభ్యులు పరలక్ష్మీదేవి, సత్యనారాయణ, సులోమాను పాల్గొన్నారు.

నూరు పడకల ఆసుపత్రి నిర్మాణ పరిశీలన చేస్తున్న సిపిఎం బృందం

నిర్మాణం ఆగిపోయిన నాగిరెడ్డిగూడెం కాలనీ ఇళ్ళు పరిశీలన

ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు మా పోరాటం ఆగదు

ఎం ఎస్ పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహాం మాదిగ

జహీరాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం): ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మొగుడంపల్లి మండల ఎమ్మార్పిఎస్ కన్వీనర్లు నిర్మల్, ప్రభాకర్ మాదిగల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు 3వ రోజు దీక్షను పూలమాలలు వేసి ప్రారంభించిన ఏ శ్రీనివాస బీఆర్ఎస్ యువ నాయకులు ఉల్లాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకువచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని, మాదిగల ఉద్యమాన్ని అణచివేసే నియంతృత్వ విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే మానుకోవాలి అని హెచ్చరిచ్చారు. అభ్రహం మాదిగ మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు ఆ మాట మీద నిలబడడం లేదని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటను తప్పిన ముఖ్యమంత్రికి తెలంగాణను పరిపాలించే అర్హత లేదని అన్నారు. మాదిగల పోరాటం నిరుద్యోగులకు వ్యతిరేకం కాదని, ఉద్యోగాల భర్తీలో మాదిగలకు మరియు అన్ని కులాలకు న్యాయం జరగాలనేదే తమ ఉద్దేశం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను ఎప్పుడో చెత్తబుట్టలో పడేసిందని అన్నారు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా ఉద్యోగ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తూ నిరుద్యోగుల మీద కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు. 17 వ తేదిన అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం తెస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ వారం రోజులు ఉద్యోగ ఫలితాలు నిలుపుదల చేస్తే ఏం నష్టం వస్తుందో తెలపాలని ప్రశ్నించారు. కేవలం ఎస్సీ కేటగిరిలోని ఉద్యోగాలన్ని మాలలకు దోచి పెట్టడానికే కుట్రబుద్ధితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రేవంత్ పాలనలో మాలలకు ఉద్యోగాలు లభిస్తే మాదిగలకు అరెస్టులు మిగిలిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎం ఎస్ పి, నాయకులు... జైరాజ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, రాంచందర్ ఏం ఈ ఏఫ్, సుకుమార్, శ్రీనివాస్, కిట్టు, ప్రశాంత్, ధనరాజ్, రాకేష్, అఖిల్, సందీప్, సతీష్, సమృద్ధి, పవన్, అజయ్, ఏసురత్నం మాదిగలు పాల్గొన్నారు.

విద్యా, ఉద్యోగాల్లో న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ.

- ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలి.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.

షాద్ నగర్ మార్చి 14(ప్రజాక్షేత్రం): ఎస్సీ వర్గీకరణ పోరాటం ప్రధానంగా విద్యా, ఉద్యోగాల్లో మాదిగలకు తగిన వాటా లభించాలనే లక్ష్యంతో జరుగుతుందని కనుక ఈ ఉద్యమాన్ని న్యాయమైన ముగింపు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. షాద్ నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా మాదిగ ఆధ్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న దీక్షలకు సంఘీభావం ప్రకటించిన అనంతరం గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ అమలులో లేకపోవడం వల్ల గత డెబ్భై ఏళ్లుగా విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అనుకూలంగా తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో వర్గీకరణను అమలు చేయకపోతే మాదిగలకు ఘోరమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నేడు తెలంగాణలో భర్తీ అవుతున్న ప్రతీ ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించి అమలులోకి తీసుకురావాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. హోలీ పండుగ రోజు కూడా దీక్షలో కూర్చొని మాదిగల ఉద్యమ సంకల్పాన్ని చాటి చెప్పిన షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ఈ నెల 17 న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెడతామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగ ప్రజలు అప్రమత్తంగా ఉండి పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, భైరపోగు శివ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, తుపాకుల పరశురాం మాదిగ, చిర్ర శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ కేశంపేట మండల ఇంచార్జీ చెన్నగోళ్ల శ్రవణ్ కుమార్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ ఏం ఎస్ ఎఫ్ తాలూకా నాయకులు భాగాల కబీర్దాస్ గోపిగద్ద బాలరాజ్, గుర్ర శేఖర్, పామిడి నాగేష్ బాగళ్ల పవన్, గోపిగద్ద రాజు, ఎంకేపల్లి సుదర్శన్, బొబ్బిలి పాండు, ఏళ్ళంపల్లి శ్రీను, శ్రీశైలం, చివిటోల్ల క్రిష్ణ, బిట్యాల యాదగిరి, ఆగిటాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాయి వల్ల వచ్చే అనర్థాలపై ప్రజలకు అవగాహన

ఏలూరు జిల్లా మార్చి 14(ప్రజాక్షేత్రం): నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో 13న చింతలపూడి మండలం నామవారం గ్రామంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం అధ్యక్షతన అసిస్టెంట్ కమీషనర్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ శ్రీ.కె.వి.యస్ ప్రభు కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోహినబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఇఓ) ఏలూరు జిల్లా ఏ ఆవులయ్య జి.పాండు రంగారావు, ఏలూరు, అజయ్ కుమార్ సింగ్ ఎఇఎస్ ఎన్ఫోర్స్మెంట్ చింతలపూడి మండలం ఎంపీపీ బానవతు రాంబాబు, చింతలపూడి మండలం ఎంపీడీవో మురళీ కృష్ణ, నామవరం సర్పంచ్ అందరూ మామవరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పరిచి, నాటు సారాయి వల్ల జరిగే అనర్థాలు గురించి విశ్లేశంగా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి, నాటు సారాయి తయారీ కలిగి ఉండుట, విక్రయించుట, రవాణా చేయుట, డ్రగ్స్, గంజాయి అన్నియు నేరములు అని తెలుపుతూ అటు వంటి నేరములు చేయువారు ఎవరైనా తమ గ్రామములలో ఎవరైనా ఉంటే వారి వివరములను వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405కు గాని ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428 గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి పేరు, వివరాలు గోప్యంగా ఉంచి వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి, వారి పై కేసులు నమోదు చేయబడును మరియు అందరితో నవోదయ 2.0 కార్యక్రమంలో సాధనకై పాటుపడి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయడమైనది. అలాగే శుక్రవారం నామవారం గ్రామములో నాటు సారాయి వల్ల జరుగు అనర్థాలు తెలియ చేయుట కు ప్రచార రథం ఏర్పాటు చేసి రోజు ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆర్ సత్యవతి, సి.ఐ ఏలూరు, ఆరిఫ్, ఎస్.ఐ,ఏలూరు ,స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐ లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్, ఫారెస్ట్ బీట్ అధికారి పి.వెంకటాచలం, గ్రామ మహిళా పోలీసు జె .స్వాతి మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపినారు.

వాటర్ ట్యాంకు పైపులైను మరియు మోటార్ రిపేర్ చేయించిన ప్రగడవరం సర్పంచ్ భూపతి.

ఏలూరు జిల్లా మార్చి 14(ప్రజాక్షేత్రం): ప్రగడవరం పంచాయతీ పరిధిలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య రాకూడదని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు ప్రగడవరం సర్పంచ్ తమ్మంద్రు భూపతి ముక్కుంపాడు గ్రామంలో గేట్ వాల్ రిపేరు చేయించి వాటర్ ట్యాంకు పైపులైన్ వేయించినారు. మరియు ప్రగడవరం ఎస్సీ కాలనీలో డ్రింకింగ్ వాటర్ మోటర్ రిపేర్ రాగా వెంటనే దానిని రిపేరు చేయించి గ్రామస్తులకు డ్రింకింగ్ వాటర్ అందించారు. సర్పంచ్, భూపతికి ధన్యవాదాలు తెలిపిన ఇరు గ్రామాల ప్రజలు.

హోలీ ముసుగులో గంజాయి విక్రయం.. వీడి అతి తెలివి మామూలుగా లేదుగా..

హైదరాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం):

హోలీ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఉదయం నుంచీ రంగులు చల్లుకుంటూ వేడుక చేసుకుంటున్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు హోలీ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇక, మహానగరం హైదరాబాద్ విషయానికి వస్తే.. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు భిన్న సంస్కృతుల్లో హోలీ జరుపుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే అదునుగా అక్రమార్కులు తమ బుర్రలకు పదును పెడుతున్నారు. హోలీ వేళ డ్రగ్స్ అమ్మేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. రంగంలోకి దిగిన నగర పోలీసులు అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. హైదరాబాద్ లోయర్ దూల్‌పేట్ మల్చిపురాలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్నా, పెద్దా, ఆగ, మగ అంతా కలిసి రంగులు చల్లుకుంటున్నారు. ఇదే అదునుగా గంజాయి విక్రేతలు కొత్త దారులు వెతికారు. ఈ మేరకు కుల్ఫీ ఐస్ క్రీమ్, బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి పెట్టి విక్రయాలు ప్రారంభించారు. అయితే డ్రగ్స్ విక్రయంపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టి కుల్ఫీ ఐస్ క్రీమ్ అమ్మే సత్యనారాయణ

సింగ్ అనే వ్యక్తి పట్టుకున్నారు. నిందితుడి నుంచి గంజాయితో తయారు చేసిన కుల్ఫీ ఐస్ క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌నూ సీజ్ చేశారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా నిందితుడు వాటిని తయారు చేసిన విధానం చూసి పోలీసులే అవాక్కయ్యారు. కాగా, సత్యనారాయణను అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారి అంజిరెడ్డి తెలిపారు. సాధారణ సమయాలు, పండగల వేళ డ్రగ్స్ కొనుగోలు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని అంజిరెడ్డి సూచించారు.

నరసాపురం పార్లమెంటు సభ్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మను పరామర్శించిన లింగపాలెం కూటమి నాయకులు.

ఏలూరు జిల్లా మార్చి 14(ప్రజాక్షేత్రం): నరసాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కి ఇటీవల ఢిల్లీలో రోడ్డు ప్రమాదం జరిగినది. శుక్రవారం వారి స్వగ్రామానికి భీమవరం వచ్చి పరామర్శించినాము త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరి ప్రార్థిస్తున్నాం, పరామర్శించిన వారిలో ఏలూరు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర రావు, లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ ప్రతినిధి, కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, సాయి కృష్ణ, తెలుగుదేశం పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దళిత రైతులపై సర్కార్ దౌర్జన్యం.

- అప్పు కట్టాలని రైతులకు నోటీసులు ఇస్తున్న బ్యాంకు యాజమాన్యాలు
- అప్పు కట్టకపోతే జెండాలు పాతి భూమిని వేలం వేస్తాం అని బెదిరింపులు

మహబూబాబాద్ జిల్లా మార్చి 14(ప్రజాక్షేత్రం): నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన మందుల యాకన్న అనే రైతు తీసుకున్న అప్పు అసలు వడ్డీ కలిపి రూ.1.25 లక్షల వరకు ఉంది. ప్రభుత్వం పూర్తి రుణమాఫీ చేశాము అని చెప్పింది కానీ తనకు ఎలాంటి రుణమాఫీ జరగలేదని, ప్రభుత్వం రైతుబందు ఇవ్వక పెట్టుబడి కోసం చేసిన అప్పులే ఇంకా తీర్చలేకపోతున్నాం, బ్యాంకు రుణాలు ఎలా చెల్లించాలంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. నర్సింహులపేట మండలంలో దాదాపు 20 మంది రైతులకు బ్యాంకు నోటీసులు వచ్చాయని, ఒకవైపు నీళ్ళు లేక పంటలు ఎండిపోతుంటే మరోవైపు బ్యాంకులు నోటీసులతో బెదిరిస్తే తాము ఎలా బ్రతకాలి అంటూ రైతులు వాపోతున్నారు.

గోపరాజు పెళ్లిలో వార్డ్ నెంబర్ మృతి

నివాళులర్పించిన సిపిఎం నేతలు.

వలిగొండ మార్చి 14(ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వార్డ్ మెంబర్ సలిగంజి నరసింహ గురువారం అకాల మరణం చెందారు. శుక్రవారం కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, గోపరాజుపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి ఎనుగుల నరసింహ, వారి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంగపాక బిక్షపతి, సహాయ కార్యదర్శి సలిగంజి రాజయ్య, సలిగంజి నరసింహ, సలిగంజి వెంకటేశం,రుద్రపల్లి లింగయ్య, సంగపాక శంకర్, సలిగంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత.

వలిగొండ మార్చి 14(ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మరియు అక్రమ ఇసుక డంపును శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన ఎర్ర రామంజి తండ్రి బుచ్చయ్య ,మరియు ఎర్ర శ్రీశైలం తండ్రి బుచ్చయ్యలకు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు మరియు దాదాపు 35 టన్నుల ఇసుక డంపును పోలీసులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ తెలిపారు.

పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం..

- పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం..
- డ్రగ్స్ ఇచ్చి కామాంధులకు బేరం..

వరంగల్ మార్చి 14(ప్రజాక్షేత్రం): వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్‌కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్‌లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్‌లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శంకర్ పల్లిలో హోలీ పండుగను జరుపుకున్న ప్రజలు

శంకర్ పల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో, మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలలో శుక్రవారం ప్రజలు హోలీ పండుగను భక్తిశ్రద్ధలతో, సంబరాలతో జరుపుకున్నారు. ఉదయం 8 గంటల నుండి పిల్లలు పెద్దలు రోడ్లపైకి వచ్చి ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ లో వివిధ రాజకీయ నాయకులు కూడా సంబరాలు జరుపుకున్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రిత్విక్ కాలనీలో ఉదయం నుండే పిల్లలు పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. కాలనీలో స్టేజ్ ఏర్పాటు చేసి మహిళలు, పిల్లలు రికార్డింగ్ డాన్సులు చేసి సంబరపడ్డారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హోలీ సంబరాలు జరుపుకున్నారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గీత వనజాక్షి

మొయినాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం): మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జే గీత వనజాక్షి రంగారెడ్డి జిల్లా న్యాయస్థానంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైయ్యారు. దాదాపుగా 20 సం వత్సరాల నుండి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ కూడా పెద్ద మంగళారం గ్రామానికి సర్పంచ్ గా కూడా తన సేవలను అందించారు. ఈ సందర్భంగా గీత వనజాక్షి మాట్లాడుతూ తన కృషి మరియు అంతర్గత శుద్ధితో ఎంచుకున్నవృత్తిలో అటుపోట్లను ఎదురుకుంటూ ఇంత గొప్ప స్థాయికి ఎదగానని, న్యాయవాద వృత్తిలోనే కాకుండా సమాజం పట్ల కూడా బాధ్యతయతంగా కొనసాగుతున్ననాని తెలిపారు. ఈ సందర్భంగా తను ఈ స్థాయికి చేరడానికి సహకరించి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

హోలీ సంబరాలలో సందడి చేసిన మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్

శంకర్ పల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో హోలీ సందర్భంగా శుక్రవారం మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్ సందడి చేశారు. పిల్లలకు, చిన్ననాటి స్నేహితులకు ఆయన రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని పురవీధుల గుండా తన మిత్రులతో కలిసి ఎంజాయ్ చేశారు. కార్యక్రమంలో కాశెట్టి సంతోష్, కిరణ్, రఘువీర్, మాశెట్టి నరేష్, సంతోష్, నరేష్, సన్నీ, శివారెడ్డి, రాజేష్, మాశెట్టి కిరణ్, మిరియాల సంతోష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల విచారణలో రిమాండ్ ఖైదీ మృతి.. స్పందించిన నిజామాబాద్ ఏసీపీ

నిజామాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం): పోలీస్ కస్టడీలో ఉన్న రిమాండ్ ఖైదీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా లో తీవ్ర కలకలం రేపుతోంది. పెద్దపల్లి జిల్లాకు చెందిన యువకుడి మృతి ఘటనపై మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. పోలీసులు పెట్టిన టార్చర్ వల్ల తమ కుమారుడు పోలీస్ స్టేషన్ లోనే మృతి చెందాడని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. సంపత్ తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ఘటన సమాచారం అందుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి.. హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకుని డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంపత్ ఆసుపత్రిలోనే కుప్పకూలి చనిపోయాడు. ఇది వైద్యులు కూడా చూశారని చెప్పుకొచ్చారు. అలాగే రిమాండ్ ఖైదీగా ఉన్న సంపత్ మృతి పై ఎంక్వయిరీ జరుగుతోందని, ముగ్గురు వైద్యుల బృందం సంపత్ మృతదేహానికి పోస్టుమార్టం చేస్తారని తెలిపారు. అలాగే అనుమానస్పద మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ సందర్భంగా ఏసీపీ చెప్పుకొచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ కన్సల్టెన్సీ ని నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన సంపత్ ఉపాధి కోసం కొంతమందిని గల్ఫ్ దేశం పంపించినట్లు సమాచారం. సంపత్ ద్వారా దుబాయికి వెళ్లిన కొందరికి పని లేక ఇబ్బందులు పడ్డారు. తమను సంపత్ కావాలనే నకిలీ వీసాలపై పంపించి మోసం చేశాడని కొంతమంది బాధితులు నిజామాబాద్ జిల్లాలోని సైబర్ క్రైం పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో నిజామాబాద్ సైబర్ క్రైం పోలీసులు సంపత్‌తో పాటు ఇంకొక వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అనంతరం రెండు రోజుల విచారణ నిమిత్తం సంపత్ ను కస్టడీలోకి తీసుకొగా.. శుక్రవారం ఉదయం సంపత్ కస్టడీలో మృతి చెందడం సంచలనంగా మారింది.

దళిత భూములు ధారాదత్తం.

మేడ్చల్ మార్చి 14(ప్రజాక్షేత్రం): దళిత భూములు ధారాదత్తం చేస్తున్నారు. ఓఆర్సీల (ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్) పేరిట ఇతరులకు కట్టబెడుతున్నారు. ప్రైవేట్ వ్యక్తులను ముఠాగా ఏర్పాటు చేసుకుని రెవెన్యూ అధికారులు దందా సాగిస్తున్నారు. భూమికి మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను బట్టి ఎకరాకు పది లక్షల రూపాయల వరకు తీసుకొని ఓఆర్సీలు ఇస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కోర్టు కేసుల్లో ఉన్న భూదాన్, ఎండోమెంట్ భూములు అయినా సరే పైరవీకారులకు డబ్బులు ముట్టచెబితే పని చేసి పెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఫైలుకు ఒక రేటును ఫిక్స్ చేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర ఆర్డీఓ ఆఫీస్ లో జోరుగా దందా సాగిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

థర్డ్ పార్టీకి ఓఆర్సీలు..

మేడ్చల్ మండలం, పూడురు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 262 లో 32 గుంటలు, సర్వే నెంబర్ 151లో 28 గుంటలు దళితుల పేరిట ఇనామ్ భూములు ఉన్నాయి. ఈ భూములకు దప్పు వీరయ్య, దప్పు వెంకయ్య, తోర్రి పోచయ్, తోర్రి భూమయ్య, నాగని బాలయ్య, నాగని చంద్రయ్య, తులసి పోచయ్య, బక్క బుచ్చయ్య, బక్క పోచయ్య, గడ్డం బాలయ్య, ఏర్పుల చిత్తయ్య, ఏర్పుల పోచయ్య ఇలా 12 మంది నిజమైన హక్కుదారులున్నారు. గత యాభై ఏళ్లుగా ఈ భూముల హక్కుదారుల ఆధీనంలో ఉన్నాయి. అయితే సర్వే నెంబర్ 151లోని 28 గుంటల భూమిని సత్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి 197374లో(ఒకే ఒక సంవత్సరం) హక్కుదారులైన 12 మందికి సొంతం అని ఉన్నప్పటికీ, అనుభవ దారు కాలమ్ లో పహాణీ రికార్డుల్లో దొంగచాటుగా ఎక్కడం గమనార్హం. ఈ రికార్డులు కూడా ఇటివలే తారుమారు అయినట్లు తెలిసింది. అయితే ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులుండగా, మాధవరెడ్డి అనే ఒక కుమారుడిని మాత్రమే రెవెన్యూ అధికారులు పరిగణనలోకి తీసుకొని నోటీసులు ఇవ్వడం, మిగతా వారికి ఇవ్వకపోవడం చర్చకు దారితీస్తోంది.

అయితే అంతకు ముందుకానీ, ప్రస్తుతం రికార్డులో మాత్రం ఆ భూమి నిజమైన 12 మంది హక్కుదారుల పేరిటనే పహాణీలో నమోదై ఉన్నాయి. ప్రస్తుతం ఆ 12 మంది వారసులు 49 మంది అయ్యారు. వీరంతా కలిసి 2023, జూలై 14న ఒక ఎంపోయూ రాసుకుని బక్క నాగరాజు, గడ్డం బాబు, గడ్డం ఎల్లమేశ్వర్ ల ముగ్గురి పేరిట మాత్రమే ఓఆర్సీ ఇవ్వాలని 2024, జూలై 20వ తేదీన కీసర ఆర్డీఓకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం ఈ భూములతో ఎటువంటి సంబంధం లేదని నాగని నర్సింహ, నాగని పోచయ్య, నాగని స్వామిలకు ఓఆర్సీ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకొని రెడీ అవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా సర్వే నెంబర్ 262లోని 32 గుంటల భూములను సైతం ఇదే తరహాలో థర్డ్ పార్టీకి ధారదత్తం చేసేందుకు కుట్ర జరుగుతున్నట్లు తెలిసింది. ఈ 32 గుంటల భూములు సైతం 197374 లో (ఒకే ఒక సంవత్సరం) అప్పట్లో పోలీస్ పటేల్ గా పనిచేసిన ముజ్జిగ వెంకటరామిరెడ్డి తన పేరిట అధికార దుర్వినియోగానికి పాల్పడి, ఆ 12 మంది హక్కుదారుల పేరిట సొంతం అని ఉన్నప్పటికీ, అనుభవదారు కాలమ్ లో దొడ్డిదారిన ఎక్కించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే చదువుకోని దళితుల భూములను కాజెయ్యాలనే ఉద్దేశంతోనే అగ్రవర్ణాలు చట్టంలోని లొసుగులను వాడుకొని 197374లో అనుభవ దారు కాలమ్ లో పహాణీలో ఎక్కించుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఆ ఒక్క సంవత్సరం అనుభవ దారు కాలమ్ లో తమ పేర్లు ఉన్నట్లయితే ఓఆర్సీకి అర్హులని కన్నింగ్ ప్లాన్ తో ఇటీవల కొందరు భూ కబ్జాదారులు రెవెన్యూ రికార్డులను తారుమారు చేసినట్లు తెలిసింది. అయితే మజ్జిగ వెంకటరామిరెడ్డికి సంబంధంలేని సావిత్రి దేవి అనే మహిళ ఓఆర్సీకి దరఖాస్తు చేసుకుంటే ఆమెకు ఓఆర్సీ ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం చూపిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. నిజమైన హక్కుదారులుగా ఉండి సంవత్సరం కాలంగా ఓఆర్సీల కోసం కీసర ఆర్డీఓ కార్యాలయం చుట్టూ దళితులు తిరిగినా వారి మొరను ఆలకించడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ కబ్జాదారుల నుంచి భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని సంబంధంలేని వ్యక్తులకు ఓఆర్సీలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

ఫైల్ కదలాలంటే పైసలు ఇవ్వాల్సిందే..

ఆర్డీఓ ఆఫీస్ లో ఏదైనా ఫైల్ కదలాలంటే పైసలు ఇవ్వాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు. నేరుగా ఆఫీసర్లకు డబ్బు ఇచ్చినా సరే లేదంటే వారు ఏర్పాటు చేసుకున్న వారి చేతులు తడిపినా పని అయిపోతుందని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. ఎన్ని రోజులు ఆఫీస్ చుట్టూ తిరిగినా పనులు కావడంలేదని, అదే పైరవీ కారులను కలిస్తే వెంటనే పని అయిపోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్ చేసి డబ్బులు వసూలు చేస్తూ ఆఫీస్ మొత్తాన్ని అవినీతి మయంగా మార్చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు కీసర ఆర్డీఓ ఆఫీస్ లో ఓఆర్సీల దందాపై సమగ్ర విచారణ జరిపిస్తే మరిన్ని సంఘటనలు వెలుగులోకి వస్తాయని పలువురు పేర్కొంటున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.

శేరిలింగంపల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం): ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యస్ ఐ వెంకటేశ్వర్లు తెలిపిన నిజామాబాద్, మాధవనగర్ కు చెందిన రాఘవేందర్ రావు (60),భార్య విజలక్ష్మి తో కలిసి దీప్తి శ్రీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా ఇతను కాలనీలో విజయ స్వగృహ ఫుడ్స్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రాఘవేంద్ర రావు మనుమడు అర్జున్ పుట్టినరోజు కావడంతో సాయంత్రం వేడుకల నిమిత్తం కుటుంబ సభ్యులు అందరూ కలిసి మధ్యాహ్నం సమయంలో పుట్టినరోజు షాపింగ్ కు వెళ్లారు. రాఘవేందర్రావును కూడా రమ్మనగా నేను ఇంట్లోనే ఉంటాను అని తెలిపారు.సాయంత్ర సమయంలో కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా బెడ్ రూమ్ లోపటి నుండి డోర్ వేసి ఉంది రాఘవేంద్రరావును ఎంత పిలిచినాపలుక లేదు కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు వెంటనే తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే రాఘవేంద్రరావు మృతి చెంది ఉన్నాడు వెంటనే మియాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కిందికి దించి మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ హాస్పిటల్ కి తరలించారు గత కొంతకాలంగా రాఘవేంద్రరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడని భరించలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది ఇంకా ఇతర ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

తెలంగాణ గ్రూప్ 3 ఫలితాలు విడుదల

హైదరాబాద్, మార్చి 14(ప్రజాక్షేత్రం): తెలంగాణ గ్రూప్3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 1,365 గ్రూప్3 సర్వీసుల పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షలు నిర్వహించగా.. ఈరోజు ఫలితాలను రిలీజ్ చేసింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్3 రాత పరీక్షలు జరిగాయి. ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 50.24 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. గ్రూప్3లో టాప్ ర్యాంకర్(పురుషులు) 339.24 మార్కులు, గ్రూప్3లో మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చిన టీజీపీఎస్సీ అధికారులు పేర్కొన్నారు.

కాగా.. ఈ నెలలోనే గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈనెల 10, 11 తేదీల్లోనే గ్రూప్ 1 మెయిన్ ఫలితాలు, గ్రూప్2 రాత పరీక్షల మార్కులను టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ 1 ఫలితాలను మార్చి 10న టీజీపీఎస్సీ విడుదల చేసింది.

గ్రూప్1 మెయిన్స్ ఫలితాలు విడుదలైన తర్వాతి రోజే గ్రూప్ 2 ఫలితాలను కూడా విడుదల చేసింది టీజీపీఎస్సీ. ఈనెల 11న గ్రూప్2 ఫలితాలు విడుదలయ్యాయి. గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 2 టాపర్‌కు అత్యధికంగా 447 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకులతో పాటు ఫైనల్ కీ కూడా విడుదలైంది.

మహిళా బిల్లులో బీసీలకు సబ్‌కోటా కల్పించాలి.

- సమ్మక్క సారలమ్మ, చాకలి ఐలమ్మలా పోరాడాలి.
- సగర మహిళా దినోత్సవ సభలో జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 14(ప్రజాక్షేత్రం): మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నగరంలోని రెడ్‌హిల్స్ ఎఫ్‌టీసీసీఐలో తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాజుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ 5శాతం ఉన్న అగ్రవర్ణ మహిళలు 54 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైతే బీసీలు ఎనిమిది మందే ఎన్నిక కావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళా సబ్ కోటా కోసం మహిళలంతా సమ్మక్కసారలమ్మ, చాకలి ఐలమ్మలా పోరాడాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో , పురుషులతో సమానంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. భగీరథుని వారసులుగా సగర జాతి ఔన్నత్యం కోసం సగర మహిళలు చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గెజిటెడ్ హోదాల్లో పని చేస్తున్న సగర మహిళా అధికారులు, స్వచ్ఛంద సేవ చేస్తున్న మహిళలను సత్కరించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కొత్తగూడెం జిల్లా దమ్మపేట వాసి పెరుమళ్ల మహాలక్ష్మయ్య కుటుంబానికి సగర సంఘం సభ్యత్వ బీమా కింద రూ.2లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్, గౌరవాధ్యక్షుడు ముత్యాల హరికిషన్, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి, మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి, ప్రధానకార్యదర్శి అతినారపు విజయలక్ష్మి, కోశాధికారి సూర జయమ్మ, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు మణిమంజరి, తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు..!

- **హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి.**
- **చిన్న పెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.**

బంట్వారం మార్చ్ 14 (ప్రజాక్షేత్రం):బంట్వారం కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య శుక్రవారం చిన్నారుల నుండి వృద్ధుల వరకు హోలీ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. బంట్వారం కేంద్రంలో ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. హనుమాన్ మందిర్ సమీపంలో హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. తెల్లవారుజాము నుంచే హోలీ సంబరాలు మొదలయ్యాయి. యువతరం ఈ పండుగను స్నేహితులు, కుటుంబ సభ్యులతో రంగుల హరివిల్లుల్లో ఆటపాటలతో ఘనంగా జరుపుకుంటున్నారు. చాలా మంది ఒకరికొకరు రంగులు పూసుకొని సెల్ఫీలు దిగుతున్నారు. స్మార్ట్ఫోన్లు వచ్చాక ఫోటోలు తీయడం యువతకు అలవాటుగా మారింది. మరోవైపు కామ దహన వేడుకలను గ్రామప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ ముందురోజు కముదిని కాల్చడం ఆనవాయితీ. కమునికి ప్రత్యేక పూజలు చేసి కమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నుండి వృద్ధుల వరకు హోలీ పండుగను ఎంతో ఉత్సాహంగా పాల్గొని. చిన్నా పెద్దా తేడా లేకుండా హోలీని జరుపుకునేందుకు ఊరూవాడా సిద్ధమై. హోలీ పండుగను ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా జరుపుకున్నారు.

జాగ్ ఫిల్మ్ నగర్ క్లబ్ లో రాజకీయాలకు అతీతంగా కమిటి ఉంటుంది...

- **మన్యం ధీరుడు చిత్రం మరుపురాని జ్ఞాపకం...**
- **నేటి నుండి అమెజాన్ ప్రయమ్ ఓ టి టి లో ప్రదర్శన..**
- **చిత్రం విజయోత్సవ సంబరాల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం,మార్చి 14(ప్రజాక్షేత్రం):మన్యం ధీరుడు చిత్రం వీక్షించడం మరుపురాని జ్ఞాపకం అని, చరిత్ర తెలుసుకునేందుకు ఈ సినిమా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.2024లో విడుదలైన ఆర్వీవీ మూవీస్ బ్యానర్పై ఆర్వీవీ సత్యనారాయణ నిర్మించిన మన్యం ధీరుడు సినిమాకు నరేష్ డెక్కల దర్శకత్వం వహించారు. ఆర్వీవీ సత్యనారాయణ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా సెప్టెంబర్ 20న విడుదలైంది. ఇప్పటికే అన్ని థియేటర్లలో రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించింది .ఈ క్రమంలో డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం విజయోత్సవ సంబరాలు చిత్ర యూనిట్ ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి,ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథి గంటా మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం లోని పాండ్రంగిలో జన్మించిన అల్లూరి సీతా రామరాజు జీవితాన్ని చిత్రంగా నిర్మించడం హర్షణీయమన్నారు. సినీ హబ్ గా విశాఖను మారుస్తామని దీనిపై ఇప్పటికే కమిటీలు వేశామన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఈ విషయం చెప్పడం జరిగిందని దానిపై ప్రణాళికలు కూడా ఏర్పాటు చేశామన్నారు. రవీంద్ర భారతి తరహాలో శంకుస్థాపనలు చేశామని,గత ప్రభుత్వము దీనిని నిర్వీర్యం చేసిందని అన్నారు. కళాకారులకు సాంస్కృతి కార్యక్రమాలు చేసుకునేందుకు వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు రవీంద్ర భారతి తరహాలో ఓ సభాస్థలని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా గత ప్రభుత్వ నిర్మించిన బుషికొండ ప్యాలెస్ ఏమి చేయాలో ప్రభుత్వానికి అర్థం కావడం లేదని, అయితే దానిపై ఇప్పటికే ఒక కమిటీ ముఖ్య మంత్రి వేశారని గుర్తు చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో రుషికొండ వద్ద ఉన్న ఫిలిం క్లబ్ నిర్వీర్యం చేశారని,ఈ నేపథ్యంలో కొత్త కమిటీని కూడా త్వరలో వేస్తున్నామని తెలిపారు. కళాకారులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకునే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేటి నుండి ఓటిటి ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రయమ్ లో ప్రదర్శన ఉంటుంది అని అందరు థియేటర్లు చూడనివారు ఓటిటి లో చూడాలని కోరారు.. అనంతరంనిర్మాత,హీరో ఆర్వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి నిజమైన చరిత్రను ఈ సినిమాలో ఆవిష్కరించామన్నారు. ఈ సినిమా కోసం కత్తి యుద్ధం, విలువిద్యలో శిక్షణ తీసుకున్నామని తెలిపారు.బ్రిటీషర్లకు వ్యతిరేకంగా అల్లూరి చేసిన వీరోచిత పోరాటం ప్రేక్షకులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు.పాడేరు,హిమాచల్ప్రదేశ్, కశ్మీర్ వంటి ప్రదేశాలలో చిత్రీకరణ జరిపాం అన్నారు.చిత్రానికి సంగీతం పవన్కుమార్ ఇచ్చారన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి,సెంచరీ యూనివర్సిటీ వీసీ జీఎస్ఎన్ రాజు,ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ అధినేత నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ,చిత్రం యూనిట్ సభ్యులు, కళాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

మన్యం ధీరుడు ట్రెండ్ సృష్టించింది-రైటర్స్ అకాడమీ చైర్మన్ రమణమూర్తి

రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి రమణమూర్తి మాట్లాడుతూ ఈ చిత్రం నిర్మించినప్పటి నుంచి థియేటర్లో విడుదలైన వరకు ఎంత సంపాదించిందో తెలియదు కాని ప్రపంచవ్యాప్తంగా ట్రెండును సృష్టించిందన్నారు. ఆర్వీవీ మూవీస్ సంస్థ రూపొందిస్తున్న చిత్రం 'మన్యం ధీరుడు' స్వీయ నిర్మాణంలో ఆర్వీవీ సత్యనారాయణ నటిస్తూ నిర్మించడం, నరేష్ డెక్కల దర్శకత్వం వహించడం అభినందనీయమన్నారు. నేటి తరానికి అల్లూరి చరిత్ర తెలుసుకోవడానికి ఈ చిత్రం దోహదం చేస్తుందని తెలిపారు.

వాగులో పడి వ్యక్తి మృతి

మాక్లూర్,మార్చి 14 (ప్రజాక్షేత్రం):

ప్రమాదవశాత్తు రైతు వాగులో పడి మృతి చెందిన ఘటన మాక్లూర్ మండలం గుంజలి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే....గోపు ఆంజనేయులు(50స ") తన పొలానికి నీటిని అందించేందుకు వాగులో నుంచి పైపు ఫిట్టింగ్ చేసే క్రమంలో వాగులో పడి మృతి చెందాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు.

ప్రజా పాలనలో ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?

- **జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చెయ్యడం సరికాదు**
- **నగరంలో భగ్గుమన్న బిఆర్ఎస్ నేతలు**

మొయినాబాద్ మార్చి 14(ప్రజాక్షేత్రం):

శుక్రవారం గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారు. అందుకు నిరసనగా మొయినాబాద్ మండలంలో మెయిన్ చౌరస్తాలో రాస్తారోకో చేసి భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మార్చుకోవాలి పేదల ప్రక్షాళన వాళ్ళు ఇచ్చిన హామీలను అమలుపరిచే విధానంలో మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే హామీలు అమలు చేసి మాట్లాడమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆయన అన్నదాంట్లో తప్పే ముందని మొయినాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దారెడ్డి వెంకటరడ్డి అన్నారు. రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రశ్నించినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేయడం జరిగింది. కేటీఆర్ ఆదేశాల మేరకు నగరాలలో నిరసన వ్యక్తం చేశారు. ఏదేమైనా కాంగ్రెస్ తీరు మారాలి ఆరు గ్యారంటీలు అమలు చేయాలని బిఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల అధ్యక్షులు దా రెడ్డి వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిద్ధాంతి నరసింహా గౌడ్, మాజీ సర్పంచ్ రవి యాదవ్, మాజీ సర్పంచ్ బాకారం సుధాకర్ యాదవ్, అరవింద్ రాజక, గునుకుర్తి దర్శన్, చిన్న మంగళారం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నడిమింటి రాములు, పూసల పర్మమేష్, షాపద్ ప్రవీణ్, రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల నిఘలో మైల్వార్

- **ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం.**
- **హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు**

బషీరాబాద్ మార్చి 14 (ప్రజాక్షేత్రం)మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో గురువారం సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సంగ్ శెట్టి సతీష్ రూ.50000 విరాళం ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే.

ఇకనుంచి గ్రామం సీసీ కెమెరాల నిఘాలో ఉంటుందని ఎస్సై శంకర్ వెల్లడించారు. ఒక్కో సిసి కెమెరా పదిమంది పోలీసులతో సమానమని, ఇకనుంచి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయడంలో సిసి కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



మదనాంతపూర్ లో వైభవంగా హోలీ ఉత్సవాలు.

- **కన్నుల పండుగగా హోలీ ఉత్సవాలు.**
- **గిరిజన సాంస్కృతులతో అందరినీ ఆకట్టుకున్న తాండావాసులు.**

పెద్దేముల్ మార్చి 14(ప్రజాక్షేత్రం)

పెద్దేముల్ మండల పరిధిలోని మదనంతాపూర్ గ్రామంలో హోలీ ఉత్సవాలను శుక్రవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గిరిజన సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఆచరిస్తూ అందర్నీ ఆకర్షింపజేశారు. ఈ హోలీ పండుగ హిందూ సంస్కృతిలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఉత్సవాలలో ఒకటి. దీనిని రంగుల పండుగ, స్నేహ భావన పండుగ, లేదా వసంత ఉత్సవం అని కూడా పిలుస్తారు.

హోలీ ప్రత్యేకతలు:ఃి

సత్యం పై ధర్మం విజయం హోలీ పండుగ ప్రాధాన్యతను చెప్పే కథల్లో హిరణ్యకశిపుడు, ప్రహ్లాదుడు, హోలికల కథ ప్రసిద్ధి. భక్త ప్రహ్లాదుని భగవంతుడిపై ఉన్న విశ్వాసం వల్ల, హోలిక అగ్నిలో దగ్ధమైపోయింది.దీని తాలూకు హోలికాదహనం కార్యక్రమం హోలీ పండుగ ముందు రోజు నిర్వహించబడుతుంది. దీంట్లో భాగంగా నిన్న రాత్రి ప్రత్యేక పూజలతో కాముని దగ్ధం చేశారు. అనంతరం ఈరోజు దినం మొత్తం ఆటపాటలతో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలతో ఊరిలోని వాడ వాడన మొత్తం ఊరేగింపుతో అందర్నీ ఆకట్టుకున్నారు. గిరిజన పద్ధతిలో 8 సంవత్సరాలకు ఒకసారి ఆచరించే ఈ పద్ధతులను కన్నుల పండుగగా జరుపుకున్నట్లు గ్రామ పెద్దలు తెలియజేశారు. దీంట్లో భాగంగా.. రంగుల వేడుక హోలీ పండుగలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లి ఆనందంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఇది మైత్రి, ప్రేమ, ఐక్యతను సూచిస్తుంది అని వారు తెలిపారు. ఈ పండుగను స్నేహానికి ప్రతీకగా.. హోలీ పండుగలో విభేదాలను మరచిపోయి, స్నేహభావంతో అందరూ కలిసిపోయి... శత్రుత్వాన్ని మరిచి స్నేహాన్ని పెంపొందించుకునే అవకాశంగా ఉంటుందని వెల్లడించారు. కాగా హోలికాదహనం (హోలీ మొదటి రోజు) - చెడు పై మంచి విజయం సాధించిన సందర్భాన్ని గుర్తుచేస్తూ భారీ మంటల దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లక్ష్మణ్ నాయక్, విజయ్ నాయక్, రాజు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బాలీవుడ్ నటులు మిథున్ చక్రవర్తి, మూన్ మూన్ సేన్ లకు ఎఫ్ టీ పీ సి ఇండియా సిటిజెన్ ఫోర్స్ జాతీయ పురస్కారాలు...

విశాఖపట్నం,మార్చి 14(ప్రజాక్షేత్రం): బాలీవుడ్ నటులు మిథున్ చక్రవర్తి, మూన్ మూన్ సేన్ లకు జాతీయ సాఫల్యతా పురస్కారాలను అందజేయనున్నట్లు ఏపీ టీపీసీ ఇండియా సిటిజెన్ఫోర్స్ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ పి.రమేష్బాబు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక, సామాజిక, సేవా, సినీ సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలను అందించిన దిగ్గజాలకు ఎఫ్ టీపీసి ఇండియాసిటిజెన్ ఫోర్స్ నేషనల్ ఎక్సలెన్సీ, సిటిజెన్ ఫోర్స్ లారెట్ అవార్డ్ లను అందించనున్నామన్నారు. ఈ జాతీయ పురస్కారాలకు విశాఖ వేదిక కానుందని, సిరిపురం జంక్షన్లోని వివిఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ వేడుకను ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ సంస్థ నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు2025లని నటులు సుమన్, భాను చందర్, రుద్రనీల్ ఘోష్, శ్రీలేఖ మిత్ర, మౌబాని సర్కార్, పావ్ సింగర్ శిష్ట రక్షిత్, రాఘవ్ ఛటర్జీ, 5 జి క్రియేటర్ ప్రొఫెసర్ ఎన్ కే గోయల్, టెలికాం డిప్యూటీ డైరెక్టర్ అనిల్ శర్మ, ఆంధ్ర ప్రదేశ్ మెడిటెక్ జోన్ ఫౌండర్ సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ జితేంద్ర శర్మ, ఆంధ్ర యూనివర్సిటీ బయోటెక్నాలజీ లాబ్స్ ప్రొఫెసర్ రవికిరణ్, బయో టెక్నాలజీ రంగంలో సాధించిన ఆవిష్కరణలకు గాను, మహిళా సాధికారికత సంస్థ షీరో హోమ్ ఫుడ్ వ్యవస్థాపకులు తిలక్ వెంకటస్వామి, జయశ్రీ తిలక్ లకు ప్రధానం చేయనున్నామని తెలిపారు. అలాగే బాలీవుడ్ నటులు నైనా గంగూలీ, ధని బోస్, పాయల్ ముఖర్జీ, అల్వియా ముఖర్జీ, ప్రీతా ముజెందార్ లకు యంగ్ టాలెంట్ అవార్డ్స్ అందించనున్నామని తెలిపారు. వేడుకల్లో క్రేజీ స్టార్ ముంతాజ్ సర్కార్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని చెప్పారు. ఎఫ్ టీపీసి సంస్థ కార్యదర్శి విజయ్ వర్మ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి పురస్కారాలని విశాఖలో నిర్వహించడం ఆనందంగా ఉందని, తద్వారా విశాఖ పేరు జాతీయ స్థాయిలో మరోసారి మారుమ్రోగనుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే వేదికపైకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని ఎఫ్ టీపీసి ఇండియా అధ్యక్షులు చైతన్య జంగా పేర్కొన్నారు. అవార్డ్స్ ఈవెంట్ కి అందరూ ఆహ్వానితులే అని,ఉచిత పాస్ లకై 6309708177 నెంబర్ కు వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ చేస్తే ఉచిత పాస్ పంపిస్తామని తెలిపారు.బిగ్ బాస్ బ్లాక్ స్టార్ షాని సాల్మన్ మాట్లాడుతూ వేడుకలకు దేశం నలుమూలల నుండి ప్రముఖులు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్య అతిథి నైనా గంగోలి మాట్లాడుతూ పాల్గొన్నారు.

మెకానికల్ డిపార్ట్మెంట్ 'అస్త్ర 3.0' లో భాగంగా కల్చరల్ ప్రోగ్రాం

విశాఖ,పీఎం పాలెం,మార్చి 14(ప్రజాక్షేత్రం):స్థానిక బాబా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో పి.యం. పాలెం, విశాఖపట్నంలో మెకానికల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యములో 5రోజుల జాతీయ లెవల్ సాంకేతిక ఫ్యూజన్ 2025: మాగ్నిఫయింగ్ వైబ్రేంట్ టెక్నా ఫెస్టివిటీ అస్త్రా 3.0 భాగంగా 3వ రోజు కల్చరల్ ప్రోగ్రాం జరిగింది.దీనిలో డ్యాన్స్, క్లాసికల్ డ్యాన్స్, ట్రెజర్ హంట్, ఇన్స్పోర్ట్స్ మొదలగునవి జరిగాయి. పై పోటీలు గెలిచిన విద్యార్థులకు కాలేజీ సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి చేతుల మీదుగా బహుమతీ ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వము వెంటనే రద్దు చేయాలి

- **జగదీశ్వర్ రెడ్డి తీరు మార్చుకోవాలి**
- **తన మాటలు ఉపసంహరించుకోకపోతే సభ నుండి సస్పెండ్ చేయాలి**
- **వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప**

బషీరాబాద్ మార్చి14 (ప్రజా క్షేత్రం) అసెంబ్లీలో జరిగిన వ్యవహారంపై వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని గౌరవించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయనను కించపరిచే విధంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప అన్నారు. ఇలాంటి వ్యవహారం జరగడం చాలా బాధాకరం ఒక దళిత వర్గానికి చెందిన స్పీకర్ ను కనీస సభ మర్యాద పాటించకుండా కించపరిస్తూ అహంకారంగా మాట్లాడడం ఇంకిత జ్ఞానం లేకుండా వ్యవహరించడం దారుణం సీనియర్ శాసనసభ్యుడు అయ్యుండి అసెంబ్లీలో ఇలా ప్రవర్తించడం భావ్యం కాదు ఈ ప్రవర్తన వల్ల మొత్తం తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో చెప్పాలి ఇలాంటి వారిని సభ నుండి సస్పెండ్ చేయడం కాదు సభ్యత్వమే రద్దుచేయవలసిందిగా కోరుకుంటున్నాం అదేవిధంగా ప్రతిపక్ష సభ్యులు కూడా జగదీశ్వర్ రెడ్డికి వత్తాసు పలకడం ఆపి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను కోరుచున్నాము లేనియెడల మీ పార్టీకి ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగం పైన గౌరవం లేదని ప్రజలు గ్రహిస్తారని అని పేర్కొన్నారు. లేనియెడల స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

చేవెళ్ళ మార్చి 14(ప్రజాక్షేత్రం):సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని రంగారెడ్డి జిల్లా మాల మహానాడు నాయకుడు ఏర్పుల ఆనంద్ (ఆనోక్) హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... స్పీకర్ దళితుడైనందుకు బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అహంకారపు మాటలు మానుకోవాలని,స్పీకర్ పై బెదిరింపులకుపాల్పడటం సరికాదన్నారు.రాష్ట్రంలో అత్యున్నతపదవుల్లో ఒకటైన స్పీకర్ పదవిని అవమానించడం ఎంతవరకు సమంజసం అన్నారు. స్పీకర్ ను అవమానిస్తే ఊరుకునేదిలేదని, క్షమాపణ చెప్పాలని, దళితనేతలపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

శంకర్పల్లి హోలీ పండుగలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బీసోళ్ళ శ్రీధర్

శంకర్ పల్లి మార్చి 14(ప్రజాక్షేత్రం):శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో శంకర్ పల్లి మాజీ సర్పంచ్ బిసోళ్ళ శ్రీధర్ పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ పిల్లలకు, యువకులకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారందరితో కలిసి చిందులు వేశారు అంతా సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గుండప్ప ప్రవీణ్, రాకేష్, లడ్డు, చిన్న, ప్రవీణ్, సాయి, రఘు, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

వెండి గ్లాసులో నీళ్లు తాగితే

జరిగేది ఇదే..!

ఆహారం మన ఆరోగ్యం అని వైద్యులు చెప్తారు. మనం ఆహారం ఎందులో తింటున్నాం.. ఎలా తింటున్నాం అన్న అంశాలు కూడా మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయుర్వేద నిపుణుల మాట. అందుకే గతంలో అరటి ఆకులో ఆహారం వడ్డించుకుంటే.. నీళ్లు తాగడానికి కూడా రాగి, వెండి గ్లాసులు వినియోగించేవారు. ఇవి మన ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతాయని పెద్దలు అంటారు. అసలు ఇంతకీ ఆహారం తీసే సమయంలో గట్టిగా ఒక నిమిషం కూడా వాడని వెండి గ్లాసులు మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావం చేస్తాయి. వెండి పాత్రలు వినియోగిస్తే ఎంతో ఉపయోగకరమనే.. శిశువులకు వెండి పాత్రల్లోనే ఆహారం పెట్టడం, ఉగ్గు పోయడం చేసేవారు. కానీ నీళ్లను వెండి గ్లాసుల్లో తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అవేంటంటే.

వ్యాధులపై పోరాడుతుంది

వెండి పాత్రలో తినడం వల్ల జీవక్రియ బాగా పెరుగుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. అంతేకాకుండా, వెండి పాత్రలలో తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారిస్తుందని నిరూపించబడింది. వెండి దాని లోహ స్వభావం పరంగా చల్లగా ఉన్నప్పటికీ, వ్యాధులతో పోరాడటానికి సహాయపడే ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. నిజానికి, వెండి గ్లాసులో నీరు త్రాగడం వల్ల పిల్లలను కాలానుగుణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుందని గమనించబడింది.

న్యాచురల్ ఫిల్టర్..

వెండి పాత్రలలో ఖనిజాలు ఉండటం నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఏ రకమైన కల్తీ పదార్థాలతోనైనా పోరాడుతుంది. అందువల్ల, వెండి పాత్రలలో నీరు త్రాగడం ఎల్లప్పుడూ మంచిది.

మెదడు శక్తిని పెంచుతుంది

వెండి సారాల్ని అనేక ఆయుర్వేద ఔషధాలలో క్రియాశీల పదార్థంగా ఉపయోగిస్తున్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా, వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి వెండి పాత్రల్లో తినిపించడం ఉత్తమ మార్గం.

వెండి గ్లాసులో నీళ్లు తాగడం శరీరానికి అంత మంచిదా?

ఆయుర్వేదం ప్రకారం, శరీరం అనేది మూడు దోషాల యొక్క ప్రత్యేకమైన కలయిక. కఫం, పిత్తం మరియు కఫం. వెండి గ్లాసుల్లో నీళ్లు తాగడం వల్ల అదనపు పిత్తం చల్లబడి సమతుల్యం అవుతుందని చెబుతారు. పేగు ఆరోగ్యానికి అంతరాయం కలిగించే హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడం, విషపదార్థాలను బయటకు పంపడం మరియు మొత్తం జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి మరియు ఫ్రీ రాడికల్ నష్టం నుండి కాపాడుతుంది. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది

శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి

వెండికి సహజంగా చల్లబరిచే లక్షణాలు ఉండటం వల్ల శరీరంలోని అదనపు వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో, వెండి కప్పు నుండి నీరు త్రాగడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.

యాంటీ బాక్టీరియల్ లక్షణాలు

వెండికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని చెబుతారు. ఈ లక్షణాలు నీటిలోని హానికరమైన బ్యాక్టీరియా మరియు వ్యాధికారకాలను నాశనం చేస్తాయి, దానిని సురక్షితంగా చేస్తాయి.

పీహెచ్ స్థాయిలు బ్యాలెన్స్ చేస్తాయి..

మీరు వెండి కప్పు నుండి నీరు త్రాగినప్పుడు, అది శరీరంలో ఆల్కలీన్ వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. దీనివల్ల ఆమ్లత్వం తగ్గుతుందని చెబుతున్నారు.

జిహ్వాని జివ్వుమనిపించే

అక్కీ రొట్టె..

ఆరోగ్యం కోసం యువత పడుతున్న కష్టాలు అన్నీ ఇన్ని కావు. నాలుక లాగేస్తున్నా నచ్చిన ఆహారాన్ని తీసుకోకుండా డైటింగ్ చేస్తుంటారు. ఏమాత్రం తప్పటడుగు పడకుండా అనేక తిప్పలు పడుతుంటారు. ప్రతి పూట ఏం తినాలన్న విషయంపై తర్జనభర్జన పడి.. తమ డైట్‌కి తగ్గ చప్పటి ఆహారం తీసుకుంటుంటారు. అలాంటి వారికి కర్ణాటక స్టైల్ అక్కీలు అద్భుత ఆహారం. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే ఆహారమే అక్కీలు. ఇవి చూడటానికి రాగి రొట్టెల తరహాలో ఉంటాయి. కానీ వీటిని కూరగాయలు, బియ్యప్పిండితో కలిపి తయారు చేస్తారు. ఇవి తిన్నతర్వాత కడుపు చాలా లైట్‌గా కూడా ఉంటుంది. అల్పాహారంగా బెస్ట్ ఫుడ్. ఇవి గ్లూటెన్ ఫ్రీ కూడా. ఇందులో ఉండే బియ్యప్పిండి వల్ల కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా లభిస్తాయి. తక్షణ శక్తిని అందిస్తాయి. సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన అక్కి రోటీ తక్కువ కొవ్వు గల అల్పాహారం. కూరగాయలు, మసాలా దినుసులు జోడించడం వల్ల డైట్‌లో ఉన్నవారికి ఇది ఉత్తమమైనది. మరి వీటిని

ఎలా తయారు చేసుకోవాలో చూద్దామా..

కావాల్సిన పదార్థాలు: బియ్యం పిండి 2 కప్పులు, పావు కప్పు తురిమిన కొబ్బరి, ఉల్లిపాయ ఒకటి, రెండు మూడు మిరపకాయలు, కొత్తిమీర కొంచెం, కరివేపాకు రెండు రెబ్బలు, చిన్న అల్లం ముక్క, చెంచాడు జీలకర్ర, తగినంత ఉప్పు, నూనె.

తయారీ విధానం: ముందుగా ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, కరివేపాకు, అల్లం చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్ర తీసుకుని అందులో బియ్యప్పిండి వేయాలి. దానికి తరిగిన కూరగాయలను వేసుకోవాలి. ఇప్పుడు కొబ్బరి తురుము, జీలకర్ర పొడి, ఉప్పు వేయాలి. దీన్ని బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని మెత్తగా చేసుకోవాలి. చపాతీ పిండి కంటే పిండి కాస్త మెత్తగా ఉండనివ్వండి. దానికి ఒక చెంచా వంట నూనెను తప్పకుండా కలపండి. అప్పుడే మీరు చేసే రోటీ మెత్తగా ఉంటుంది. మూత మూసివేసి 10 నిమిషాలు ఉంచండి. అరటి ఆకుపై కొద్దిగా నూనె వేయండి. ఇప్పుడు పిండిని చిన్న బంతిని తీసుకోండి. మీ చేతితో సున్నితంగా నొక్కండి. అరచేతి

వెడల్పు రోటీని తయారు చేయండి.

ఇప్పుడు పాన్ వేడి చేయండి. దానిపై రోటీని ఉంచండి. నూనె వేసి రెండు వైపులా బాగా కాల్చాలి. కొబ్బరి చట్నీ లేదా ఊరగాయతో అక్కి రోటీని ఆస్వాదించండి. అక్కి రోటీలో క్యారెట్ తురుము కూడా వేసుకోవచ్చు. ఇది పిల్లల లంచ్ బాక్స్‌లకు కూడా చాలా బాగుంటుంది. అక్కి రోటీ నోరూరించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇది క్యారెట్, కొబ్బరి, మసాలా దినుసులతో తయారుచేస్తారు కాబట్టి.. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది

హోలీ మరకలు పోవట్లేదా..

ఇలా చేయండి..!

హోలీ అంటేనే రంగుల పండగ. మతాలకు అతీతంగా అంతా కలిసి జరుపుకునే ఉత్సవం. ప్రతి ఏడాది హోలీని దేశవ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకుంటారు. హోలీ జరుపుకొనేటప్పుడు ఎంతో బాగున్నా ఆ తర్వాత రంగుల మరకలను పోగెట్టడం మాత్రం చాలా పెద్ద టాస్క్ అనే చెప్పాలి. బట్టలపై హోలీ రంగులు వేసిన గుర్తులు చెరగేవి కావని కొందరు కొత్త దుస్తులను కూడా పక్కనబడేస్తారు. ఇక ఒంటిపై పడినవి అయితే వాటిని పోగొట్టుకోవడానికి రకరకాల సబ్బులు, షాంపులు వాడేస్తారు. కానీ ఫలితం మాత్రం అంతంతమాత్రంగానే ఉంటుంది. అయితే వీటికి నిపుణులు కొన్ని చిట్కాలు చెప్తున్నారు. వీటిని పాటిస్తే హోలీ రంగుల మరకలను తొలగించడంలో మంచి ఫలితాలను అందుకోవచ్చని చెప్తున్నారు. మరి ఇంతకీ అవేంటో తెలుసా..

ఆయిల్‌తో పోగొట్టండి..

హోలీ ఆడిన తర్వాత నేరుగా నీటితో కడగకుండా.. స్నానం చేసే ముందు ఇంట్లో ఉండే ఏదో ఒక ఆయిల్ తీసుకుని.. శరీరమంతా మసాజ్ చేయండి. దీంతో చర్మానికి, బట్టలకు పట్టిన కలర్స్ వదులుతాయి.

నిమ్మరసం

నిమ్మకాయలోని ఆమ్ల స్వభావం బట్టల నుండి మరకను తొలగించడంలో సహాయపడుతుంది. డెనిమ్ సాధారణంగా నిమ్మరసంలో మరకను కేవలం 15 నుండి 20 నిమిషాల్లో నానబెడుతుంది, ఆ తర్వాత మీరు మీ చేతులతో ఆ ప్రాంతాన్ని సున్నితంగా స్క్రబ్ చేస్తే, మీరు మార్పును గమనించవచ్చు. కానీ, హోలీ దుస్తులను జాగ్రత్తగా విడిగా ఉతకండి ఎందుకంటే అవి మీ ఇతర దుస్తులపై కూడా మరకను కలిగిస్తాయి.

వెనిగర్

మరో సానుకూల చిట్కా ఏమిటంటే, 23 లీటర్ల చల్లటి నీటిలో అర కప్పు వెనిగర్ మరియు ఒక టీస్పూన్ వాషింగ్ పౌడర్ కలపడం. ఇక్కడ ఉన్న యాసిడ్ మీ డెనిమ్‌ల నుండి రంగును తీసివేసి వాటిని కొత్తగా మరియు తాజాగా చేస్తుంది. మీరు మీ ఇతర బట్టలకు కూడా ఇలా చేయవచ్చు, ఎందుకంటే వాటిపై తాజా మరకలు ఉండవచ్చు.

నిమ్మకాయ – రాతి ఉప్పు..

చర్మానికి అంటుకున్న హోలీ కలర్స్ ఒక పట్టాన వదలవు. కాబట్టి నిమ్మరసంలో కొద్దిగా రాతి ఉప్పు కలిపి.. రంగులు ఉన్న చోట అప్లై చేయండి. ఓ ఐదు నిమిషాలు ఆగిన తర్వాత నీటితో కడిగేయండి. నిమ్మ కాయలో ఉండే సిట్రిక్ యాసిడ్.. కెమికల్స్ మరకలను తొలగించడంలో బాగా పని చేస్తుంది.

విండో క్లీనర్లు

ఇది చాలా అరుదుగా వినిపించే ట్రిక్, కానీ ఇది ఇప్పుడు డెనిమ్‌ను ఎప్పటికన్నా ఎక్కువగా తయారు చేయగలదు. మీరు మీ డెనిమ్‌పై స్పష్టమైన అమ్మోనియా ఆధారిత స్ప్రేఆన్ విండో క్లీనర్‌ను ఉపయోగించాలి మరియు దానిని దాదాపు 1520 నిమిషాలు ఆ ప్రదేశంలో ఉంచండి. ఇప్పుడు, మరకను శుభ్రమైన గుడ్డతో తుడిచి, ఆపై శుభ్రం చేసి, బకెట్ నీటిలో కడిగి, ఫలితాన్ని చూడండి.

బ్లీచ్ ఉపయోగించండి

మీ బట్టలు తెల్లటి నీడలో ఉంటే, లేదా అవి డెనిమ్ అయితే, వాటిని క్లోరిన్ లేని బ్లీచ్ పౌడర్ లేదా ద్రవంతో గోరువెచ్చని నీటిలో నానబెట్టండి. వాటిని విడిగా ఉతికి ఆరబెట్టండి, తద్వారా రంగులు ఇతర బట్టలపై పడకుండా నిరోధించండి.

మద్యం

ఇది మీకు కొంచెం ఖరీదైన పరుగు కావచ్చు, దీనిలో మీరు మరకపై కొంత పలచని ఆల్కహాల్ రుద్ది, ఆపై చల్లటి నీటితో త్వరగా శుభ్రం చేసుకోవాలి. ఇప్పుడు, మీ డెనిమ్‌లను పూర్తిగా కడగండి, మరక మసకబారడం మీరు గమనించవచ్చు. వీటిని ఉపయోగిస్తే మరకలు మటుమాయం అవుతాయని కాదు.. కానీ మంచి ఫలితాలు వస్తాయి.

చిరంజీవి అనిల్ 'మెగా' స్పీడ్..

త్వరలోనే సెకండ్ హాఫ్?

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర' అనే సినిమా చేస్తున్నారు. వశిష్ట మల్లిడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీపై భారీ అంచనాలున్నాయి. కుదిరితే సమ్మర్ లేదా ఆగష్టులో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాలెన్స్ షూటింగ్ పూర్తి చేసే పనిలో ఉంది విశ్వంభర చిత్ర యూనిట్. మరోవైపు గ్రాఫిక్స్ వర్క్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. ఇక ఈ సినిమా తర్వాత అనిల్ రావిపూడితో చిరంజీవి సినిమా చేయబోతున్నారు.

పోయిన సంక్రాంతికి అనిల్ రావిపూడి 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాతో 300 కోట్లు కొల్లగొట్టాడు. ఇప్పుడు అదే జోష్‌లో చిరంజీవి సినిమాను పట్టాలెక్కించడానికి పరుగులు పెడుతున్నాడు. మెగాస్టార్ సినిమాను వచ్చే సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాడు. అయితే ఈ సినిమా ఇంకా స్క్రిప్ట్ స్టేజీలోనే ఉంది. ఇటీవల వైజాగ్‌లో తన టీమ్‌తో కలిసి డైరెక్టర్ స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాడు. కానీ అప్పుడే డైలాగ్ వెర్షన్‌తో సహా ఫస్ట్ హాఫ్ స్క్రిప్ట్‌ను లాక్ చేశాడట. త్వరలోనే హైదరాబాద్‌లో సెకండ్ హాఫ్‌ని కూడా పూర్తి చేయనున్నారట.

మరోవైపు మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా మొదలయ్యాయని తెలుస్తోంది. 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంలో కీలక పాత్ర పోషించిన భీమ్స్ సిసిరోలియో చిరంజీవి మూవీకి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నాడు. ఇప్పటికే అదిరిపోయే ట్యూన్స్ సిద్ధం చేశాడట భీమ్స్. సమ్మర్‌లో రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ చేసి.. 2026 సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ చేసేలా చిత్ర యూనిట్ టార్గెట్ పెట్టుకుంది. ఈ సినిమాను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. మరి మెగాస్టార్‌తో అనిల్ ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలి.

'రెట్రో' మూవీ నుంచి పూజా హెగ్డే అప్ డేట్..

ఒక్కప్పుడు డబ్బింగ్ అర్టిస్ట్‌లకు చాలా డిమాండ్ ఉండేది. ఎందుకంటే హీరోయిన్స్ హీరోలకు.. చాలా వరకు వారి వాయిస్ వారికి సూట్ అవ్వదు. అందుకే వాలకి సెపరేట్‌గా డబ్బింగ్ ఆర్టిస్టుల ఉంటారు. కానీ ప్రజంట్ ఇప్పుడు ఉన్న హీరోయిన్‌లు చాలా మంది తమ సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తెరపై పాత్ర సహజంగా కనిపించడంతో పాటు, అభిమానులకు మరింత చేరువకావొచ్చనే ఉద్దేశ్యంతో ఓన్ డబ్బింగ్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు. ఇప్పటికే రష్మిక మందన్న, కీర్తి సురేష్, సాయిపల్లవి వంటి అగ్రతారలు డబ్బింగ్ కోసం సొంతంగా వాయిస్ అందిస్తున్నారు.

ఇప్పుడు వీరి వరుసలో పూజా హెగ్డే చేరింది. ఈ భామ తమిళంలో సూర్య సరసన 'రెట్రో' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. కార్తిక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ మే నెలలో విడుదలకానుంది. అయితే ఈ మువీ కోసం పూజాహెగ్డే తమిళంలో సొంతంగా డబ్బింగ్ చెప్పిందట.. అలాగే 'నా కెరీర్ తొలిసారి సొంతంగా డబ్బింగ్ చెప్పడం ఆనందంగా ఉంది, ఇక ముందు అన్ని భాషల్లో ఇదే పద్ధతి ఫాలో అవుతాను. తెలుగు సినిమాల్లో కూడా ఓన్ డబ్బింగ్ చెప్పేందుకు గట్టిగా ప్రయత్నిస్తను' అని తెలిపింది పూజ. ఇక గత కొంతకాలంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న ఈ అమ్మడు ప్రస్తుతం ఫోకస్ మొత్తం తమిళ ఇండస్ట్రీ పై పెట్టింది. సూర్య 'రెట్రో'తో పాటుగా, దళపతి విజయ్ 'జన నాయగన్', రాఘవ లారెన్స్ 'కాంచన4' వంటి వరుస చిత్రాల్లో నటిస్తోంది. మరి ఈ చిత్రాలు దక్షిణాదిన తనకు పూర్వ వైభవం తెచ్చిపెడతాయా లేదో చూడాలి.

మహాభారతం మొదలవుతోంది..

'మహాభారతం'.. ఎందరో దర్శకులు, నటులకు డ్రీమ్ ప్రాజెక్ట్. బడాబడా దర్శకులు, హీరోలు సైతం 'మహాభారతాన్ని' వెండితెరపై పెట్టాలన్న ఆశ ఉన్నా.. హ్యాండిలింగ్ కష్టమని ఊరుకుంటున్నారు. వారిలో టాలీవుడ్ జక్కన్న రాజమౌళితో పాటు బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్స్ అమీర్ ఖాన్ కూడా ఉన్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి అమీర్ ఖాన్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. అతి త్వరలోనే తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారతం' పట్టాలెక్కనుందని ప్రకటించారు. మార్చి 14న తన పుట్టిరోజు సందర్భంగా ఆయన విలేకర్లు, ఫాటోగ్రాఫర్లతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ.. "మహాభారత్ నా డ్రీమ్ ప్రాజెక్ట్. భారీ స్థాయిలో దానిని సిద్ధం చేయాలని అనుకుంటున్నాం. ఆ మేరకు పనులు ప్రారంభిస్తున్నాం. స్క్రిప్ట్ వర్క్ మాత్రమే మొదలు పెడుతున్నాం. దీని కోసం ఒక టీమ్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నాం. మేము ఎన్నో విషయాల గురించి అన్వేషిస్తున్నాం. చూడాలి ఏం జరుగుతుందో" అని ఆయన చెప్పారు.ఇదే ప్రాజెక్ట్ గురించి ఆయన గతంలోనూ మాట్లాడారు. మహాభారత్ మీద సినిమా చేయడమంటే ఒక యజ్ఞంతో సమానం అన్నారు. దానిని విశిష్టతకు భంగం కలిగించకుండా సినిమా రూపొందించేందుకు శ్రమిస్తున్నానన్నారు. ఆ ప్రాజెక్ట్ విషయంలో తాను ఎంతో భయంతో ఉన్నట్లు కూడా చెప్పారు.

సెప్టెంబర్ లో అఖండ 2!

నందమూరి బాలకృష్ణ సరసన హీరోయిన్గా నటించే అవకాశాన్ని దక్కించుకున్న గోల్డెన్ లెగ్ బ్యూటీ సంయుక్త మీనన్ శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేసింది. నిజానికి తెలుగులో ఎంట్రీ ఇచ్చిన తర్వాత దాదాపు అన్ని సినిమాలతో హిట్లు కొడుతూ వస్తోంది. ఇక ఈ భామ ఇప్పుడు నందమూరి బాలకృష్ణతో కలిసి నటించబోతోన్న విషయాన్ని సినిమా యూనిట్ జనవరిలోనే అధికారికంగా ప్రకటించింది. నందమూరి బాలకృష్ణ ప్రస్తుతానికి తన సూపర్ హిట్ చిత్రం అఖండ సీక్వెల్ చేస్తున్నారు. అఖండ 2 తాండవం పేరుతో ఈ సినిమాని డైరెక్టర్ బోయపాటి తెరకెక్కిస్తున్నారు.

ఇక ఈ మధ్యనే మహాకుంభమేళాలో కొన్ని సీన్స్ షూట్ చేసుకు రాగా తరువాత అన్నపూర్ణ స్టూడియోలో ఒక షెడ్యూల్ షూట్ చేశారు. ఇక సెప్టెంబర్ లో అఖండ 2 చిత్రం విడుదలవుతుందని హీరోయిన్ సంయుక్త మీనన్ చెప్పుకొచ్చింది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన సంయుక్త మీనన్....ఇవాళ వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశ్వీరదించగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం మూడు సినిమాలో నటిస్తున్నాని...బాలకృష్ణతో నటించడం మంచి అనుభూతి కలిగిస్తుందన్నారు సంయుక్త మీనన్.

నా కూతురును ఎత్తుకెళ్లారు..అందుకే..

బాలీవుడ్ స్వీట్ కపుల్ అలియా, రణ్‌బీర్‌కు కలిగిన స్వీట్ డాటర్ పేరు రాహా. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అలియా భట్.. తన కూతురు ఫొటోలను కూడా షేర్ చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు చాలా ఫొటోలనే షేర్ చేసుకుంది అలియా. జామ్‌నగర్ ట్రిప్, ప్యారిస్ ట్రిప్‌లకు చెందిన అన్ని ఫొటోలను కూడా అలియా.. సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. మరి ఏమందో ఏమో కానీ ఒక్కసారిగా ఈ ఫొటోలను అలియా డలీట్ చేసేసింది. అన్ని ట్రిప్‌లకు సంబంధించిన ఫొటోలను, తన కూతురుకు సంబంధించి ప్రతి ఫొటోను సోషల్ మీడియాలో లేకుండా డిలట్ చేసేసింది. ఒక్కసారిగా అలియా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందో తెలియక.. నెటిజన్లు అనేక ఊహాగానాలు కూడా షురూ చేసేశారు. ఈ క్రమంలో తాను తీసుకున్న ఈ నిర్ణయంపై అలియా క్లారిటీ ఇచ్చింది. తనకు వచ్చిన పీడకల వల్లే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది అలియా."ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లోకి చొరబడి.. తన కుమార్తె రాహాను ఎత్తుకెళ్లినట్లు కల వచ్చింది. ఇది చాలా దారుణం. ఈ ఘటనతో పాప సంరక్షణ కోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణియించు కున్నాను. తన వివరాలు, ఫొటోలు సోషల్ మీడియాలో ఉంచవద్దని అనుకున్నా.. మా అభ్యర్థనను మన్నించండి.. అర్థం చేసుకోండి. మా అనుమతి లేకుండా ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దు. ఎప్పుడైనా మాతో పాటు పాప ఫొటో కూడా ఉంటే ముఖం కనపడకుండా బ్లర్ చేయండి. తగిన జాగ్రత్తలు తీసుకోండి. సమయం వచ్చినప్పుడు ఆమెను నేనే మీ ముందుకు తీసుకొస్తాను. పాప పుట్టుకతో నా జీవితం పరిపూర్ణమైనట్లు అనిపిస్తుంది. నేను ఎంతో మారాను" అని ఆలియా పేర్కొంది.